Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP/ 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 186 విశాఖపట్నం, 05 మే 2023 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## వెనుకబడిన ప్రాంతాల్లో రెండు వేల ఆలయాలు నిర్మిస్తాం



ధర్మ ప్రచారంలో భాగంగా వెనుకబడిన ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఆలయాల నిర్మాణం చేపడుతున్నామని టీటీడీ బోర్డు ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డి చెప్పారు. ముఖ్యమంత్రి జగన్ ఆదేశాల మేరకు గిరిజన, మత్స్యకార, దళితవాడల్లో ఈ ఆలయాల నిర్మాణం ప్రారంభించామన్నారు. గడిచిన నాలుగేళ్లలో రెండు తెలుగు రాష్ట్రాల్లోని వెనుకబడిన ప్రాంతాల్లో సుమారు 2 వేల ఆలయాల నిర్మాణానికి చర్యలు చేపట్టామన్నారు. గిరిజన, మత్స్యకార, దళితవాడల్లో ఆలయ నిర్మాణాలు చేపట్టామని సుబ్బారెడ్డి వెల్లడించారు.

మన్యం జిల్లా సీతంపేటలో టిటిడి నూతనంగా నిర్మించిన శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయ మహాసంప్రోక్షణ శాస్త్రోక్తంగా నిర్వహించారు. టీటీడీ ఛైర్మన్ సుబ్బారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సుదూర ప్రాంతాల నుంచి తిరుమలకు విచ్చేసి స్వామివారిని దర్శించుకోలేని భక్తుల కోసం గడిచిన నాలుగేళ్లలో రెండు తెలుగు రాష్ట్రాల్లోని వెనుకబడిన ప్రాంతాల్లో సుమారు 2 వేల ఆలయాల నిర్మాణానికి చర్యలు చేపట్టామని తెలిపారు. సీతంపేటలో ఒకటిన్నర సంవత్సరాల అతి తక్కువ వ్యవధిలో దాదాపు రూ.10 కోట్లతో ఆలయ నిర్మాణం చేపట్టామని చెప్పారు. ఆలయం వద్ద నిర్మించిన కల్యాణ మండపాన్ని మరింతగా విస్తరించి, చుట్టుపక్కల గిరిజన భక్తులు ఉచితంగా శుభకార్యాలు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తామని వెల్లడించారు.

మరో గిరిజన ప్రాంతమైన రంపచోడవరంలో ఈనెల 17 నుంచి 22వ తేదీ వరకు నూతన ఆలయం మహా సంప్రోక్షణ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలియజేశారు. అదేవిధంగా ఏజెన్సీ ప్రాంతమైన కురుపాంలో శ్రీవారి ఆలయాన్ని నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. నులకు రవాణా, వసతి, ఆహారం ఉచితంగా కల్పించి తిరుమల బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ద్వార దర్శనం ఉచితంగా చేయిస్తున్నామని తెలిపారు. ఈ ప్రాంతాల నుంచి స్వామివారి మీద అచంచలమైన భక్తి విశ్వాసాలతో వేలాది మంది శ్రీవారి సేవకులు తిరుమలకు విచ్చేసి తోటి భక్తులకు సేవ చేయడం అభినందించదగ్గ విషయమన్నారు. వీరందరికీ స్వామివారి ఆశీస్సులు మెండుగా ఉండాలని కోరుకుంటున్నానని, రాబోయే రోజుల్లో ఈ ప్రాంతాల నుండి మరింతమంది శ్రీవారి సేవకులుగా భక్తులకు సేవలు అందించాలని కోరారు.

## పెండ్లి కుమార్తె తల్లి ఖాతాకు షాదీ తోఫా



కళ్యాణమస్తు, షాదీ తోఫా పథకాలకు సంబంధించి జగన్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. పథకాల కింద అందించే ఆర్థిక సాయాన్ని పెళ్లి కూతురు తల్లుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తారు. ఈ సంవత్సరం ఫిబ్రవరి, గతేడాది అక్టోబరు నుంచి డిసెంబరు నెలల మధ్య పథకాలకు దరఖాస్తు చేసుకున్నవారికి ఆర్థిక సహాయం అందించిన సంగతి తెలిసిందే. అప్పుడు ఆ సాయాన్ని పెళ్లికూతురు బ్యాంకు ఖాతాలో జమచేయగా, ఈసారి వారి తల్లుల ఖాతాల్లో జమచేయబోతున్నారు.

ఈ విషయాన్ని గ్రామ, వార్డు సచివాలయ శాఖ అధికారులు తెలిపారు. ఒకవేళ తల్లి మరణిస్తే పెళ్లి కుమార్తె నిర్ణయం మేరకు ఆమె తండ్రి, అన్నదమ్ములు, గార్డియన్‌గా వ్యవహరించేవారి ఖాతాల్లో జమచేస్తారు. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను విడుదల చేశారు. కులాంతర వివాహం చేసుకున్నవారికి మాత్రం పెళ్లికూతురు ఖాతాలో జమచేస్తారు. ఎస్సీ, ఎస్టీలకు లక్ష రూపాయలు, కులాంతర వివాహాలకు రూ.1.20 లక్షలు, మైనారిటీలకు రూ.లక్ష, బీసీలకు రూ.50 వేల చొప్పున ఇస్తారు.

కులాంతర వివాహానికి రూ.75 వేలు, దివ్యాంగులకు రూ.1.50 లక్షలు, భవన నిర్మాణ కార్మిక కుటుంబాలకు రూ.40 వేల సాయమందిస్తారు. అర్హులంతా వార్డు, గ్రామ సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలంటే.. వధువుకు 18 సంవత్సరాలు, వరుడుకి 21 సంవత్సరాల వయసు నిండివుండాలి. ఇద్దరూ పదోతరగతి ఉత్తీర్ణులవ్వాలి. మొదటి వివాహానికి మాత్రమే ప్రభుత్వం సాయం చేస్తుంది.

అయితే భర్త చనిపోతే వితంతువుకు

(మిగతా 2లో)

## జమ్మూ కాశ్మీర్‌లో కూలిన హెలికాప్టర్



జమ్మూ కాశ్మీర్ లో గురువారం ఉదయం హెలికాప్టర్ ప్రమాదం జరిగింది. ఆర్మీ ఏఎల్‌హెచ్ ధ్రువ్ హెలికాప్టర్ జమ్మూ కాశ్మీర్‌లోని కిష్త్వార్ ప్రాంతంలో కూలిపోయింది. హిల్ జిల్లా మార్వా ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంలో పైలట్, కో-పైలట్ గాయపడ్డారు. ఒకరు స్వల్పంగా గాయపడ్డారు. వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నామని ఆర్మీ అధికారులు తెలిపారు. ప్రమాదం జరిగినప్పుడు హెలికాప్టర్ లో ముగ్గురు ఉన్నట్లు అధికారులు ముందుగా తెలిపారు.

"ఉదయం 11:15 గంటలకు, ఆర్మీ ఏవియేషన్ ALH ధృవ్ హెలికాప్టర్ కార్యాచరణ మిషన్‌లో భాగంగా J&K కిష్త్వార్ ప్రాంతంలోని మారువా నది ఒడ్డున ముందుజాగ్రత్తగా ల్యాండింగ్ చేసే క్రమంలో ఈ ప్రమాదం జరిగింది." అని భారత సైన్యం తెలిపింది. తక్షణ సహాయక చర్యలు ప్రారంభించామని అధికారులు చెప్పారు. ఆర్మీ రెస్క్యూ బృందాలు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయ చర్యలు చేపట్టాయని వివరించారు.

"హెలికాప్టర్ లో ఇద్దరు పైలట్లు, ఒక సాంకేతిక నిపుణుడు ఉన్నారు. గాయపడిన ముగ్గురు సిబ్బందిని ఉధంపూర్ కమాండ్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై విచారణకు ఆదేశించాం. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది" అని భారత సైన్య అధికారులు తెలిపారు. ఈ మార్చి ప్రారంభంలో అరుణాచల్ ప్రదేశ్‌లోని మండల కొండల ప్రాంతంలో ఇండియన్ ఆర్మీ ఏవియేషన్

(మిగతా 2లో)

## బీజేపీకి దేశవ్యాప్త అభిమానులను కర్ణాటక ఎన్నికలు

**బెంగళూరు/జయనగర్:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాని మోదీ హవాతో వరుసగా మరోసారి అధికారంలోకి వస్తామని బీజేపీ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. వాన దేవుడి దెబ్బకు బెంగళూరులో నరేంద్ర మోదీ రోడ్ షోలు ఒకటికి రెండు అయ్యాయి. వాన దేవుడి దెబ్బతో ప్రధాని నరేంద్ర మోదీ రోడ్ షోల ప్లాన్ మొత్తం తారుమారు అయ్యింది.

కరునాడు కురుక్షేత్రంలో విన్నర్ ఎవరు ? అనే విషయంలో ఇంత వరకు క్లారిటీ లేదు. మే 10వ తేదీన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. మే 13వ తేదీన ఎన్నికల కౌంటింగ్ ఫలితాలు వెలువడనున్నాయి. కర్ణాటక రారాజు ఎవరు అని మే 13వ తేదీ తేలిపోనుంది. ఇప్పటికే కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ, కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు కర్ణాటకలో మకాం వేశారు.

కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో తాడోపేడో తేల్చుకోవాలని డిసైడ్ అయిన బీజేపీ నాయకులు వారి చివరి అస్త్రంగా ప్రధాని నరేంద్ర మోదీతో బెంగళూరులో రోడ్ షో ఏర్పాటు చేశారు. ఇంతకు ముందు బెంగళూరులో ఒకే రోజు ప్రధాని నరేంద్ర మోదీతో రెండు రోడ్ షోలు నిర్వహించడానికి నాయకులు ఏర్పాట్లు చేస్తూ పక్కా ప్లాన్ చేశారు.



అయితే బెంగళూరులో విపరీతమైన వనాలు పడుతుండటంతో ప్రధాని నరేంద్ర మోదీ రోడ్ షోలు రెండు రోజులు నిర్వహించాలని బీజేపీ నాయకులు డిసైడ్ అయ్యారు. శనివారం, ఆదివారం బెంగళూరులో రెండు రోజుల పాటు ప్రధాని నరేంద్ర మోదీ రోడ్ షో నిర్వహించనున్నారు. గుజరాత్ లోని అహమ్మదాబాద్ మోడల్ తీరుతోనే బెంగళూరులో ప్రధాని నరేంద్ర మోదీ క్లైమాక్స్ లో రెండు రోడ్ షోలు నిర్వహించాలని డిసైడ్ అయ్యారని తెలిసింది.

బెంగళూరులో గత నాలుగు రోజుల నుంచి భారీ వర్షాలు పడుతున్నాయి, భారీ వర్షాల దెబ్బతో ప్రధాని నరేంద్ర మోదీ రోడ్ షోలు రద్దు అయితే మొదటికే మోసం వస్తుందని అనుకున్న బీజేపీ నాయకులు శనివారం, ఆదివారం బెంగళూరులో ప్రధాని నరేంద్ర మోదీ రోడ్ షోలు నిర్వహించాలని డిసైడ్ అయ్యారు.

బెంగళూరులో కొన్ని రోజుల నుంచి సాయంత్రం పూట వాన దుమ్ములేపుతోంది. అందుకే శనివారం ఉదయం ప్రధాని నరేంద్ర మోదీ రోడ్ షో ఎప్పటిలాగే కొనసాగుతుందని. శనివారం సాయంత్రం నిర్వహించాల్సిన రోడ్ ఆదివారం ఉదయం 10 గంటలకు మొదలౌతుందని బీజేపీ నాయకులు తెలిపారు.

శనివారం ఉదయం 10 గంటల నుంచి 1 గంటల వరకు, అలాగే ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మద్యాహ్నం 1 గంట వరకు ప్రధాని నరేంద్ర మోదీ రోడ్ షో నిర్వహిస్తారని

(మిగతా 2లో)

## విశాఖ రైల్వేస్టేషన్‌లో అద్దెకు బైక్, కార్లు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ రైల్వే స్టేషన్ కి వచ్చే ప్రయాణీకులు, పర్యాటకులు, ప్రజలు అద్దె వాహనాలను సద్వినియోగం చేసుకోవాలని రైల్వే డివిజనల్ మేనేజర్ అనూప్ కుమార్ శతపతి కోరారు. రైల్వే స్టేషన్ రిజర్వేషన్ కౌంటర్ ఆవరణలో రాధా కృష్ణ ఎంటర్ ప్రైజెస్ ఏర్పాటు చేసిన బైక్, కార్ రెంటల్స్ ను ఆయన గురువారం ప్రారంభించారు.



అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కార్లు, బైకులు రోజు వారీ అద్దె ప్రాతిపదికన అందించడం అభినందనీయం అన్నారు. సంస్థ అధినేత నాయుడు మాట్లాడుతూ, రోజుకి బైక్ అయితే రూ.500, కారు అయితే రూ.2,500 వంతున అద్దె ఛార్జ్ చేస్తున్నాము అన్నారు.

విశాఖలో రోజురోజుకు పర్యాటకం అభివృద్ధి చెందుతున్న తరుణంలో అద్దె వాహనాలకు డిమాండ్ పెరిగింది అన్నారు. వినియోగదారులు ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ ఇవ్వాల్సి వుంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది, పలువురు రైల్వే అధికారులు పాల్గొన్నారు.

## ఆదివారం ఎలమంచిలిలో జనసేన కార్యాలయం ప్రారంభం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జనసేన ఎలమంచిలి నియోజకవర్గ కార్యాలయం రాంబిల్లి మండలం, వెంకటాపురం జంక్షన్ హరిపురంలో ఈనెల 7వ తేదీన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు చేతుల మీదుగా ప్రారంభిస్తున్నట్టు ఎలమంచిలి నియోజవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ సుందరపు విజయ్ కుమార్ తెలిపారు. గురువారం స్థానిక బైపాస్ రోడ్ లో ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాట్లాడుతూ అనకాపల్లి జనసేన కార్యాలయం వద్ద నుండి భారీ ఎత్తున బైక్ ర్యాలీతో నాగబాబు ను ఎలమంచిలి కార్యాలయం ప్రారంభోత్సవానికి ఊరేగింపుగా ఉండు తీసుకు వెళ్తామన్నారు. ర్యాలీ మునగపాక, అచ్యుతాపురంజంక్షన్ మీదుగా వెంకటాపురం జంక్షన్ హరిపురం నూతన కార్యాలయం వద్దకు చేరుకుంటుందన్నారు. అనంతరం భారీ బహిరంగ సభ జరుగుతుందన్నారు. అనకాపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి పరుచూరి భాస్కరరావు మాట్లాడుతూ పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబుకు జనసేన నాయకులు కార్యకర్తలు వీర మహిళలు ఘనస్వాగతం పలికి ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. సొంత పనులు మానుకొని అయినా సరే జన సైనికులు ర్యాలీని విజయవంతం చేసి తమ సత్తా చాటుకోవాలని అనకాపల్లి జనసైనికులకు ఆయన పిలుపునిచ్చారు. చోడవరం జనసేన పార్టీ ఇంచార్జ్ టీవీఎస్ ఎన్ రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో రెండు అతిపెద్ద పార్టీలను ఎదుర్కొంటూ నాలుగేళ్లుగా ప్రజల సమస్యలపై పోరాడుతున్న పార్టీ జనసేన అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు తమ పార్టీని ఆశీర్వదించి తమ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ను ముఖ్యమంత్రినీ చేయాలని కోరారు. ఏడో తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు ర్యాలీ ప్రారంభమవుతుందని, ఎలమంచిలి కార్యాలయం వద్ద సాయంత్రం ఐదు గంటలకు బహిరంగ సభ జరుగుతుందని ఆయన తెలిపారు. సమావేశంలో పలువురు జనసేన నాయకులు పాల్గొన్నారు.

## భూ దందాలకు పాల్పడుతున్న చోటా నాయకులు

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** కాలంతో పోటీపడి అభివృద్ధి చెందుతున్న నగరాల్లో కాకినాడ నగరం కూడా ముందు వరుసలో ఉంది.వ్యాపార వాణిజ్య రంగాలకు సంబంధించిన వివిధ సంస్థలు ఇక్కడ తమ కార్యకలాపాలు నిర్వహించుకోవడంతో కాకినాడలో భూములకు గిరాకీ పెరిగింది.అలాగే కాకినాడ నగరానికి చేరి ఉన్న గ్రామాల్లో కూడా భూమి ధరలకు రెక్కలు వచ్చాయి. దీంతో అక్రమార్కుల కంటి చూపు ప్రభుత్వ స్థలాలపై పడింది. రాజకీయ పలుకుబడితో అధికార యంత్రాంగాన్ని చెప్పు చేతల్లో పెట్టుకుని ద్వితీయ శ్రేణి నాయకులు చేస్తున్న కబ్జాల పర్వంలో కాకినాడ గ్రామీణ ప్రాంతం స్వామి నగర్ లో కోట్ల రూపాయల విలువ చేసే సామాజిక స్థలం కైంకర్యానికి గురయిందనే వాదనలు వినిపిస్తున్నాయి.సుమారు 10 సెంట్ల భూమిని స్థానిక నాయకుడు కబ్జాచేసి అనంతరం రూ.3 కోట్లు



చేతులు మారాయి అనే అభియోగంపై తూరంగి మాజీ ఎంపీటీసీ పితాని వెంకటరాము స్పందించారు. గత తెలుగు దేశం పార్టీ హయాంలో సర్వే నెంబరు 112,113లో అప్పటి ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి 63 మంది లబ్ధిదారలకు నివేశ స్థలాల పంపిణీ కార్యక్రమంలో పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.అయితే ఈ సర్వే నంబర్లో ఉన్న భూమి పల్లపు ప్రాంతం కావడంతో దానిని మెరక చేసుకోలేక లబ్ధిదారులు ఆగిపోయారు. అనంతరం ఎన్నికలు రావడం వైకాపా ప్రభుత్వం అధికారంలోకి రావడంతో స్వామినగర్ ఇళ్ళ స్థలాల వివాదంలో చిక్కుకుంది. పాత లబ్ధిదారుల స్థానంలో వైకాపా కార్యకర్తలకు చోటు ఇవ్వడంతో పరిస్థితి మరింత జటిలంగా మారి న్యాయస్థానం, లోకాయుక్త గడప తొక్కింది. ఇప్పటికీ ఈ అంశం కోర్టు పరిధిలో కొనసాగుతునే ఉందని మాజీ ఎంపిటిసి పితాని వివరించారు.

అయితే సందట్లో సడేమియా అన్నట్లు ఈ లే అవుట్ కు సంబంధించిన కామన్ సైట్, అప్పుడు ఎమ్మార్వో చేసిన లేఅవుట్లను మార్చి కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కన్నబాబుకు తెలియకుండా కోట్ల రూపాయల నొక్కేసిన స్థానిక వైకాపా నాయకుడి అవినీతిపై ఎమ్మెల్యే కన్నబాబు విచారణ జరిపించి దోషులపై చర్యలు తీసుకోవాలని పితాని రాము డిమాండు చేశారు. ఎమ్మెల్యే పేరు చెప్పి ప్రజాధనాన్ని లూటి

(మిగతా 2లో)

(మొదటి పేజీ తరువాయిలు)

## పెండ్లి కుమార్తె తల్లి ఖాతాకు షాదీ తోఫా

సాయమందించేలా మినహాయింపు ఇచ్చారు. ఇద్దరు పదో తరగతి పాస్ అవ్వాల్సిందే. చదువును ప్రోత్సహించడంతో పాటూ బాల్య వివాహాలను అరికట్టడం కోసం ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. మొదటి పెళ్లికి మాత్రమే ఈ సాయం అందుతుంది. అయితే భర్త చనిపోతే.. వితంతువుకు మాత్రం సాయం అందించేలా మినహాయింపు ఇచ్చారు.

## జమ్మూ కాశ్మీర్‌లో కూలిన హెలికాప్టర్

చీతా హెలికాప్టర్ కూలిపోవడంతో ఇద్దరు పైలట్లు మరణించారు.

ప్రమాదం జరిగిన తర్వాత ఇండియన్ ఆర్మీ, సశాస్త్ర సీమా బల్ మరియు పోలీసులు సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.

అధికారుల ప్రకారం, ఆర్మీకి చెందిన చితా హెలికాప్టర్ ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్‌తో సంబంధాన్ని కోల్పోయి ప్రమాదం జరిగింది.

## బీజేపీకి దేశవ్యాప్త అభిమానులను కర్ణాటక ఎన్నికలు

బీజేపీ నాయకులు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ ఏప్రిల్ 29వ తేదీ నుంచి మే 7వ తేదీ వరకు కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ బిజీగా ఉన్నారు.

శనివారం, ఆదివారం బెంగళూరులో 38 కిలోమీటర్ల దూరం ప్రధాని నరేంద్ర మోదీ రోడ్ షోలు నిర్వహించనున్నారు. శనివారం ప్రధాని నరంద్ర మోదీ బెంగళూరులోని ఐదు నియోజక వర్గాల్లో రోడ్ షో నిర్వహిస్తారు. ఆదివారం మిగిలిన ప్రాంతాల్లో ప్రధాని నరేంద్ర మోదీ రోడ్ షో నిర్వహిస్తారు. శనివారం, ఆదివారం ప్రధాని నరేంద్ర మోదీ రోడ్ షోలు నిర్వహించే పరిసర ప్రాంతాల్లో వాహన సంచారం నిషేధించామని బెంగళూరు సిటీ పోలీసు అధికారులు తెలిపారు.

## భూ దందాలకు పాల్పడుతున్న చోటా నాయకులు

చేసే అవినీతి నాయకులను ప్రోత్సహిచే విధానానికి ఎమ్మెల్యే కన్నబాబు దూరంగా ఉండాలని హితవు పలికారు. అధికార యంత్రాంగాన్ని సైతం శాసించే ఇటువంటి చోటా నాయకుల కదలికలపై దృష్టి సారించి ప్రభుత్వానికి చెడ్డపేరు రాకుండా కాపాడాల్సిన బాధ్యత జిల్లా పార్టీ అధ్యక్షుడిగా కన్నబాబుకు ఉందని మాజీ ఎంపీటీసీ పితాని అన్నారు.

# అట్టహాసంగా దిలీప్ కుమార్ జన్మదిన వేడుకలు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్ జన్మదినోత్సవం వేడుకలు తుమ్మ పాలలో గురువారం ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు గుడివాడ అమర్నాథ్ ముఖ్యఅతిథిగా పాల్గొని దిలీప్ కుమార్ వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా అభిమానుల ఏర్పాటు చేసిన కేకును దిలీప్ కుమార్ కట్ చేశారు. మంత్రి అమర్నాథ్ దిలీప్ కుమార్ ఒకరికి ఒకరు తినిపించుకున్నారు.

వైసీపీ పట్టణ శాఖ అధ్యక్షుడు మందపాటి జానకిరామరాజు, మండల పార్టీ అధ్యక్షుడు అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు దిలీప్ కుమార్ ను పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ వైద్యాలయం అభివృద్ధి కమిటీ డైరెక్టర్ డాక్టర్ జి రామ్మూర్తి, వైసిపి యోజన విభాగం అధ్యక్షుడు జాజుల రమేష్, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మల్ల బుల్లిబాబు, దేవుడు బాబు, పలువురు సర్పంచులు ఎంపీటీసీలు, పార్టీ నాయకులు కార్యకర్తలు దిలీప్ కుమార్ అభిమానులు కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులపై పిల్లి అనంత లక్ష్మీ ఆవేదన



కాకినాడ, (విశాఖ సమాచారమ్): రాష్ట్రంలో వెనుకబడిన వర్గాలను లక్ష్యంగా చేసుకుని అధికార ప్రభుత్వం రాజకీయ కక్ష్య తోనే ఆదిరెడ్డి అప్పారావు, వాసులపై అక్రమ కేసులు బనాయించారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తి, కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి పేర్కొన్నారు. "పిల్లి" దంపతులు రాజమండ్రి లో ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవాని నివాసంలో ఆమెను పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బలహీన వర్గాల ఉన్నతిని ప్రభుత్వం జీర్ణించుకోలేకపోతుందని , తమ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి వాసులపై కక్ష్య సాధింపు చర్యలలో భాగంగానే చిట్ ఫండ్ కంపెనీ పై చందాదారుల నుండి ఎటువంటి ఫిర్యాదులు లేకపోయినా నిబంధనలకు నీల్లోదిలి కనీసం నోటీసులు కూడా ఇవ్వకుండా అక్రమ అరెస్టకు పాల్పడడం బాధాకరమని అన్నారు. వైకాపా ప్రభుత్వం చేస్తున్న అక్రమాలు, అన్యాయాలను ప్రశ్నిస్తున్న వారిపై కేసులు పెడుతూ బెదిరింపులకు పాల్పడుతున్నారని,ఇటువంటి చర్యలతో తెదేపా మనోధైర్యాన్ని దెబ్బతీయాలేరని, అధికార దుర్వినియోగంతో బీసీలను అణదొక్కలని చూడడం సరికాదని అన్నారు.అలాగే టీడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కడియం గ్రామంలోరేపు మధ్యాహ్నం జరిగే రైతన్నలతో ఫీల్డ్ విజిట్ అనంతరం రాజమండ్రి సెంట్రల్ జైలు వద్ద ఆదిరెడ్డి అప్పారావు, వాసు లను పరామర్శించిన అనంతరం ఆదిరెడ్డి భవాని ను ఓదార్చడానికి ఆమె నివాసానికి వెళ్లనున్నారని తెలిపారు.ఆదిరెడ్డి భవాని ని పరామర్శించిన వారిలో టిడిపి నాయకులు బుంగా సింహాద్రి, జి .శ్రీనివాస్, పాలిక ఉషారాణి సూర్యప్రకాష్, పలివెల గాయత్రి, పిల్లి గాయత్రి,బొజ్జా భవానిసాంభశివరావు, గుత్తుల లక్ష్మి తదితరులు ఉన్నారు.

%ఖు21

| | | |
|---|---|---|
| పంచాంగం | | శుక్రవారం 05-05-2022<br>శోభాకృత్ నామ సంవత్సరము<br>ఉత్తరాయనం వసంత రుతువు<br>వైశాఖ మాసం |

తిథి : పూర్ణిమ రా. 10.37

నక్షత్రం : స్వాతి రా. 09.36 వ.

వర్జ్యం : రా. 03.13 ల 04.49 వ.

## నేడు లక్నోలో ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్ ప్రారంభం

కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడలశాఖ మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ మరియు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మే 5న లక్నో గోమతినగర్‌లో గల ఇందిరా గాంధీ ప్రతిష్ఠాన్‌లో ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్ 2022 (కెఐయూజీ 2021)లోగో, జెర్సీ, మస్కట్ మరియు గీతాన్ని ఆవిష్కరించనున్నారు.

ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్ 3వ ఎడిషన్ మే 23 నుండి జూన్ 3 వరకు జరుగుతుందిబీ లక్నోలోని బాబు బనారసి దాస్ యూనివర్సిటీలో మే 25న ప్రారంభోత్సవం జరగనుంది.

యువజన వ్యవహారాలు మరియు క్రీడల శాఖ సహాయ మంత్రి శ్రీ నిసిత్ ప్రమాణిక్, ఉత్తరప్రదేశ్ క్రీడల మంత్రి శ్రీ గిరీష్ చంద్ర యాదవ్ సహా ఇతర ప్రముఖులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు.

కెఐయూజీ రాబోయే ఎడిషన్‌లో దేశవ్యాప్తంగా 200 కంటే ఎక్కువ విశ్వవిద్యాలయాల నుండి 4700 కంటే ఎక్కువ మంది అథ్లెట్లు పాల్గొంటారని అంచనా వేయబడింది. మొత్తం భాగస్వామ్యం 7000కి చేరుకుంటుంది. ఈ ఎడిషన్‌లో ప్రదర్శించాల్సిన క్రీడా విభాగాల సంఖ్య 21. యూనివర్శిటీ గేమ్స్ చరిత్రలో ఇదే అత్యధికం. రోయింగ్ కూడా మొదటిసారిగా ప్రవేశపెట్టబడుతుంది.

## కాకినాడలో న్యూ హ్యూండయ్ ఆథరైజ్డ్ షోరూం శుభారంభం

కాకినాడ, (విశాఖ సమాచారమ్): జగన్నాధపురం అన్నమగాటి సెంటరులో నూతనంగా ఏర్పాటైన సాయిస్వర్ణ హ్యూండయ్ ఆథరైజ్డ్ డీలర్ షిప్ షోరూంను పూజా కార్యక్రమంతో ప్రారంభించారు. విజయవాడకు చెందిన సాయిస్వర్ణ హ్యూండయ్ యాజమాన్యం ఈ షోరూం నిర్వహిస్తున్నారు. పూజ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రముఖ ఆద్యాత్మికవేత్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసారు. ఈ సంధర్భంగా సాయిస్వర్ణ హ్యూండయ్ అధినేత దండమూడి స్టాలిన్ బాబు మాట్లాడుతూ కాకినాడ పట్టణంలో హ్యూండయ్ కార్లకు అతి పెద్ద సర్వీస్ సెంటర్ ను ప్రారంభించామని, అన్ని మోడల్ కార్లు అందుబాటులో ఉంచుతూ ఎంపిక చేసిన నూతన కార్ల కొనుగోలుపై 5గ్రా బంగారు కాయిన్ ఉచితంగా అందిస్తున్నామని చెప్పారు. వాహనం సర్వీసింగ్ ఇచ్చినవారికి పికప్,డ్రాపింగ్ సదుపాయం కల్పిస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో కస్టమర్లు, ఫైనాన్స్,ఇన్స్యూరెన్స్ కంపెనీల ప్రతినిధులు,సాయి స్వర్ణ హ్యూండయ్ సిబ్బంది పాల్గొన్నారు.

# వైసీపీకి వ్యతిరేకంగా టీడీపీ నేతల ప్రదర్శన



గాజువాక, (విశాఖ సమాచారమ్): నాలుగు సంవత్సరాలుగా వైకాపాలనలో దగా పడిన ఆంధ్రప్రదేశ్ ని జగనాసుర అరాచకా పాలన నుండి విముక్తి కలిగించాలని విశాఖ పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక మాజీ శాసనసభ్యులు పల్లా శ్రీనివాస్ రావు కోరారు. గురువారం పాత గాజువాక కూడలిలో జగనాసుర అవినీతి నేర రాక్షసుడు. అనే పుస్తకాన్ని నమస్కరించి. నిరసన కార్యక్రమం చూపెట్టారు. గాజువాక నియోజవర్గ తెలుగుదేశం పార్టీ సమన్యకర్త ప్రసాదుల శ్రీనివాస్ అధ్యక్షతన ఈ కార్యక్రమంలో పల్లా శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ. అధికారం కోసం సొంత బాబాయిని హత్య చేయించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. పరిపాలన రాజధాని పేరుతో ఉత్తరాంధ్రలో సుమారు 40000 కోట్ల రూపాయల విలువచేసే భూములు కబ్జా చేశారు అన్నారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్ని. తన గొప్పగా చెప్పుకుంటూ శంకుస్థాపన పేరుతో సరికొత్త డ్రామాలాడుతున్నారని మండిపడ్డారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్ బోండా జగన్. రాష్ట్ర పార్టీ కార్యదర్శి పుచ్చ విజయకుమార్. జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గంధం శ్రీనివాసరావు, జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు ఎస్. అనంతలక్ష్మి,రాష్ట్ర పార్టీ నాయకులు చెరుకూరు నాగేశ్వరరావు, జిల్లా పార్టీ కార్యదర్శులు గంతకూరు అప్పారావు, గోమాడు వాసు, గోకాడ ముత్యాలు, వార్డు అధ్యక్షులు నమ్మి అప్పారావు, రట్టి వాసు, గాజువాక నియోజవర్గం బీసీ సెల్ అధ్యక్షులు తమిరిశివప్రసాద్టిడిపి నాయకులు సాలపు.రమరావు. టీ ఎన్టీయూసీ కార్యదర్శి వి అప్పలనాయుడు. బీసీ సెల్ కార్యదర్శి మల్లి చిన్నోడు గాజువాక వాణిజ్యబాగ అధ్యక్షులు. సిహెచ్ వి శ్రీనివాస్. బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి పోతిన వెంకట్రావు.మహిళా నాయకులు సమ్మిడి ఉమా. స్వర్ణపుడి రాంబాయి సరోజిని. పోలవరం జ్యోతి. తదితరులు పాల్గొన్నారు.

తిరుపతిలో కొనదలుచుకుంటే సంప్రదించండి
LEASE PURPOSE,FACTORY PURPOSE BUY ANY LANDS
WARE HOUSE,FACTORY PURPOSE BUY AND LEASE
తిరుపతిలో కొనదలుచుకుంటే ఇ నంబర్ సంప్రదించండి
CONTACT NUMBER
9000076484
THIRUPATHI AREA

విద్యుత్ కోతల నుండే కాకుండా
విద్యుత్ ఛార్జీల నుంచి కూడా ఉపశమనం

- మీకు కావల్సిన విద్యుత్‌ను మీ ఇంటి వద్ద మీరే ఉత్పత్తి చేసుకోండి.
- సగం ఛార్జీలకే హాయిగా నిరంతరాయంగా విద్యుత్‌ను వినియోగించుకోండి.
- మీకు అందుబాటులో ఇప్పుడు అతి నాణ్యతా ప్రమాణాలతో కూడిన సౌర విద్యుత్ ఉత్పాదన పలకలు మేము ఏర్పాటు చేస్తాం.

సౌర గుణకాలు



ఎంఎస్ఎల్ రెన్యువబుల్ ఎనర్జీ పవర్ ప్రైవేట్ లిమిటెడ్.
గణేష్ కోలని, శ్రీనివాస్ నగర్, విశాఖపట్నం. సెల్ : 93470 52341 (వాట్సప్) veera2k6@gmail.com
మీకు అందుబాటులోకి తీసుకువస్తున్న వారు
విశాఖ సమాచారమ్ తెలుగు దినపత్రిక, విశాఖపట్నం.
సెల్ : 93939 49345 మరియు 82475 26179



ప్రకృతిలో అన్నింటికన్నా విలువైనది సూర్యకాంతి. ఆరోగ్య ప్రదాత సూర్యభగవానుడు మానవాళికి సూర్యకాంతి ద్వారా విటమిన్ డి ప్రసాదిస్తున్నాడు. ఆరోగ్యంతో బాటు మన ఇంటిలో నిత్యం వెలుతురు అవసరం. మీ యొక్క విద్యుత్ పరికరాలు ఆటంకం లేకుండా నిరంతరాయంగా పనిచేయడానికి ప్రభుత్వం మీద ఆధారపడకుండా సౌరశక్తిని ఉపయోగించి మీ ఇంటి వద్ద మీరే విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం మీకు నేరుగా ఇచ్చే సబ్సిడీని కూడా వినియోగించుకోవచ్చు. వాణిజ్య అవసరాలకు ప్రభుత్వం వసూలు చేస్తున్న ఛార్జీలలో సగం ధరకే మీకు మీ విద్యుత్ లభిస్తుంది.

విద్యుత్ ప్రాజెక్టులలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనుభవం, నైపుణ్యం కలిగి ఉండడమే కాకుండా అనేక ప్రాజెక్టులు విజయవంతంగా నిర్వహించిన ఎంఎస్ఎల్ రెన్యువబుల్ ఎనర్జీ సంస్థతో విశాఖ సమాచారమ్ మార్కెటింగ్ ఒప్పందం చేసుకుంది. గ్రామ గ్రామాన విశాఖ సమాచారమ్ ప్రతినిధులు మీకు అందుబాటులో ఉండి 25 ఏళ్ల మన్నిక గల ఈ సొంత సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయిస్తారు. బ్యాంకు రుణ సౌకర్యం కూడా కలదు.

# విశాఖ సమాచారమ్

శుక్రవారం 05-05-2023


## అదుపు తప్పిన ప్రజా ప్రవర్తన

రాష్ట్రంలో ప్రజల ప్రవర్తన అదుపు తప్పింది. చట్టం పట్ల అధిక చట్టం ప్రజలు ఎటువంటి గౌరవాన్ని ప్రదర్శించడం లేదు. రాజ్యాంగం నిర్వచించిన ప్రవర్తనా నియమావళి అధికారులకు సంబంధించినదిగా ప్రజలు భావిస్తున్నారు. చట్ట ఉల్లంఘనకు పాల్పడుతూ అది సర్వ సాధారణమైన విషయంగా భావిస్తున్నారు. తెలివి తక్కువగాను, మూర్ఖంగానూ ఆలోచించి ప్రజల సంఖ్య నిరంతరం పెరిగిపోతోంది. ఇతరుల పట్ల బాధ్యతగా ప్రవర్తించాలనే కనీస పరిజ్ఞానం కానరావడం లేదు.

కొందరు మూర్ఖులు ఆహార పదార్థాలు, మందులను కల్తీ చేసే విషయంలో వాటిని వినియోగించే ప్రజల ఆరోగ్యం గురించి ఆలోచించడం లేదు. అదే విధంగా గంజాయి, మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలు, హానికర పదార్థాలు విక్రయించే వారు కేవలం తమ లాభాలే చూసుకుంటున్నారు గానీ వీటి కారణంగా ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని, ఇది దేశానికి ఎంతో నష్టదాయకమని ఆలోచించడం లేదు. ఆహార కల్తీ నియంత్రణ శాఖ, నిరోధక శాఖ మనదేశంలో చాలా బలహీనంగా పనిచేస్తున్నాయి. విక్రేతల సంఖ్యతో పోల్చితే వీరి సంఖ్య నామమాత్రంగా కూడా కనిపించడం లేదు. ఆహారపదార్థాల విక్రేతలు లైసెన్స్ తీసుకొని మాత్రమే వాటిని విక్రయించాలని, విక్రయ ప్రదేశం, తయారీ ప్రదేశములకు సంబంధించి పూర్తిస్థాయి ఆరోగ్య నిబంధనలు పాటించాలని ఎవ్వరూ అనుకోవడం లేదు. ఫలితంగా నాణ్యత లేని ఆహారం, కలుషితమైన ఆహారం, వినియోగించకూడని పదార్థాలు వినియోగించి ఎక్కడ పడితే అక్కడ లభిస్తున్నాయి. ఇలాంటి నాణ్యతలేని వస్తువులను విక్రయించడం నేరం అనే విషయం విక్రేతలకు తెలియదు. అధికారులు కూడా ఏనాడూ తెలియ చెప్పడం లేదు సరికదా ఎటువంటి కేసులూ నమోదు చేయడం లేదు.

తమ గొప్పలను కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రచారం చేసుకుంటున్న ప్రభుత్వాలు ప్రజల ఆరోగ్య భద్రత విషయంలో పాటించ వలసిన నియమ నిబంధనలను గురించి ప్రజలకు తెలియజెప్పేలా ప్రకటనలు చేయడం లేదు.

వాహన చోదకుల విషయానికి వచ్చినట్లయితే చట్ట ఉల్లంఘన మరీ తీవ్రంగా ఉంది. కాలం చెల్లిన వాహనాలు, చట్టవిరుద్ధంగా తిరిగి నిర్మించిన వాహనాలు, దొంగిలించబడిన వాహనాల విడిభాగాలతో కూర్చబడిన వాహనాలు యథేచ్ఛగా రోడ్లపై సంచరిస్తున్నా చట్టానికి చిక్కడం లేదు. వాహన కాలుష్యం మితిమీరి పోతోంది. ఇక వాహనాలు ద్వారా వెదజల్లబడుతున్న శబ్ధకాలుష్యం కూడా మరీ ఘోరంగా ఉంది. వాహనాలు నడపడంలో పాటించవలసిన నిబంధనలను అత్యధికులు పాటించడం లేదు. రోడ్డుపై పయనించడమే ధ్యేయంగా నిబంధనలను, విధానాలను మరచి అసహ్యంగా వాహనాలు నడుపుతున్నారు. పిచ్చిపిచ్చిగా హారన్లు వాయిస్తూ పాదచారులను, ఇతర వాహన చోదకులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఆటోడ్రైవర్ల ప్రవర్తన చాలా విచారకరంగా ఉంది. ట్రాఫిక్ పోలీసులను కూడా వారు లక్ష్య పెట్టడం లేదు. ఫిర్యాదు చేస్తామంటే చేసుకోమని బెదిరిస్తున్నారు. ఎక్కడ పడితే అక్కడ వారికి అనువుగాను, ఇతరులకు ఇబ్బందికరంగాను ఆటోలను పార్కింగ్ చేసి ఉంచుతున్నారు. వేగంగా వెళుతూ అకస్మాత్తుగా రోడ్డు మధ్యలో నిలిచి వెనుక వచ్చే వాహనాలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ట్రాఫిక్ పోలీసులు స్థిరంగా ఒకచోట ఉద్యోగం చేయలేకపోవడం ఇందుకు కారణం కావచ్చు. ప్రాంతాల వారీగా ట్రాఫిక్ నియంత్రణను, క్రమ శిక్షణను పాటించకపోతే నగర పోలీసులకు చెడ్డపేరు వస్తుంది. ఇక దౌర్జన్యాలు, గూండాయిజం, వగైరాల విషయంలో కూడా యువతరం ప్రవర్తన పూర్తిగా అదుపు తప్పింది. ఇటీవల కాలంలో జరిగిన హత్యలు దీనికి ఉదాహరణగా చెప్పుకోవచ్చు. పోలీసులు నమోదు చేస్తున్న రౌడీ షీటర్ల సంఖ్య కూడా అత్యధికంగా పెరుగుతున్న విషయం గమనార్హం.

## గంజాయి, మాదకద్రవ్యాలపై విరుచుకుపడ్డ మాజీ ఎమ్మెల్సీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జగన్మోహన్ రెడ్డి అబద్ధాలు ప్రచారం చేయడంలో దిట్టని ప్రజలను నమ్మించడానికి మీ బిడ్డ, దేవుని దయ అని సెంటిమెంట్ మాటలు అంటారని, మహిళల మన్నలు పొందడానికి ఎన్నికలసమీపిస్తున్నందున శంకుస్థాపనలకు చేసిన వాటికి తిరిగి శంకుస్థాపనలు చేస్తూ తమ ఘనతగా చెప్పుకోవడం జగన్ మోహన్ రెడ్డికి చెల్లిందని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు స్థానిక టిడిపి జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వైసీపీ ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు. చోడవరం నియోజవర్గ ఇన్చార్జ్ బత్తుల తాతయ్య బాబు మాట్లాడుతూ జగన్ రెడ్డి మాటలు రెండు నాలుక ధోరణి లో ఉంటాయని ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు ఒకలాగా అధికారం ఉన్నప్పుడు ఒకలాగా మాట్లాడటం ఇతని నైజం అని తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో భోగాపురం ఎయిర్ పోర్టు కు నాడు చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకుంటే అయ్యన్నపాత్రుడు, గంట శ్రీనివాసరావుకు, అవంతి కి లబ్ధి చేకూర్చడం కోసమే అక్కడ విమానాశ్రయానికి నిర్ణయం తీసుకున్నారని విమర్శించిన జగన్ రెడ్డి ఇప్పుడు అక్కడ వీళ్ళ భూములను ఎందుకు వదిలేసారని తాతయ్య బాబు ప్రశ్నించారు. మాడుగుల ఇన్చార్జ్ పీ.వీ జి కుమార్ మాట్లాడుతూ ఒకప్పుడు దేశం మొత్తానికి ఆహారాన్ని అందించిన అన్నపూర్ణగా పేరుగాంచిన ఆంధ్రప్రదేశ్ జగన్ రెడ్డి ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చిన తర్వాత గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు హబ్ గా మారిందని, ప్రతిరోజు కొన్ని లక్షల టన్నుల గంజాయి ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల దాటుతుంటే వాటిని తరలించే వారిపై మాత్రం కేవలం 1775 కేసులు మాత్రమే పెట్టారని, దీన్ని బట్టి చూస్తే వైసీపీ నాయకుల గంజాయి మాఫియా కు ఏ విధంగా సహకరిస్తున్నారో అర్థమవుతుందని కుమార్ మండిపడ్డారు. పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి లాలం కాశీ నాయుడు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కి పెట్టుబడులు రాక సైకో ముఖ్యమంత్రి పాలనలో పెరిగిన నిరుద్యోగం సమస్య పెరిగిపోయిందని, యువతే దేశానికి భవిష్యత్తు అయితే జగన్ రెడ్డి వారికి సరిగా ఉద్యోగం అవకాశాలు కల్పించడం లేదని, గతంలో 35 శాతం ఉన్న నిరుద్యోగ సంఖ్య ప్రస్తుతం 73 శాతానికి పెరిగినట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయని కాశీనాయుడు అన్నారు. జగన్ రెడ్డి ప్రతి సమావేశంలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించినప్పుడు ధరల పెరుగుదల, నిరుద్యోగం, నాలుగు సంవత్సరాలయిన రాష్ట్రంలో కొత్త పెట్టుబడులు రాక పోగా, ఉన్న కంపెనీలు ఎందుకు రాష్ట్రాన్ని విడిచిపెట్టి వెళ్ళిపోతున్నాయో దాని గురించి మాట్లాడితే బాగుంటుంది కానీ, కానీ ఈ సైకో ముఖ్యమంత్రి తన వైఫల్యాలను దాచుకోవడానికి నంగనాచి మాటలు, మీ బిడ్డ, దేవుని దయ నంగి ఏడ్పులు ఏడుస్తాడని సభలో చంద్రబాబు నాయుడు ను తిట్టడం దుర్భాషలాడడం ఈ రెండింటితో సరిపడతాడని తన అవినీతి అక్రమాలను బయటపడకుండా ప్రజలను తప్పుదోవ పట్టించడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తారని నాగ జగదీష్ మండిపడ్డారు. రాష్ట్రంలో సుమారు 48 లక్షల మంది పట్టభద్రులు ఉన్నారని వారిలో కనీసం డబ్బే శాతానికి పైగా ఉద్యోగాలు లేక నిరుద్యోగ భృతి ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమావేశంలో తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షులు గునూరు మల్లు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ ఈ- ఆఫీసులోనే జరగాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రెవిన్యూ శాఖలో ఉత్తర ప్రత్యుత్తరాలని ఈ ఆఫీసు లోనే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన రెవిన్యూ అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రీ సర్వే, స్పందన, ధ్రువపత్రాల జారీ, 22 ఏ, మొదలైన పనులన్నీ మరింత వేగవంతంగా పూర్తి చేయాలి అన్నారు. స్పందన అర్జీల పరిష్కారంలో ప్రజల సంతృప్తి శాతం పెంచేందుకు ప్రతి శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం చేపడు తున్నట్లు తెలిపారు. ఆర్డీవో నుంచి ఎల్ డి సి వరకు అందరూ ఈ- ఆఫీసునే అనుసరించా లన్నారు. సర్వేలో అధికారులందరూ సమన్వయంతో పని చేయాలన్నారు. జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి మాట్లాడుతూ స్టోన్ ప్లాంటేషన్ (సర్వే రాళ్ల వేయడం) మొదటి పేస్ విజయవంతంగా పూర్తి చేసినందుకు అభినందించారు. ఇదే స్ఫూర్తితో రెండవ పేస్ కూడా పూర్తి చేయాలన్నారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి పి. వెంకటరమణ, జిల్లా సర్వే అధికారి, అన్ని మండలాల తాసిల్దార్లు డీటీలు మండల సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** భూ సమేత శ్రీ అభయ వెంకటేశ్వర స్వామీ ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలు సందర్భంగా పరవాడ మండలం ఈ బోనంగి లో వెలసిన వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ఈనెల 8 నుండి 10 వ తేదీ వరకు ' శ్రీ వైఖానస భాస్కర ' శ్రీమాన్ ఖండవిల్లి రాజేశ్వర వర ప్రసాద ఆచార్యులు వారి ఆధ్వర్యంలో స్వామి వారి బ్రహ్మోత్సవములు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ఒక ప్రకటనలో తెలిపారు

08 సోమవారం ఉదయం 8.30 నుండి విశిష్ట పూజలు, హెూమాలు.,09 మంగళవారం ఉదయం 8.30 నుండి స్వామీ వారి ఊరేగింపు పల్లకి సేవ.

సాయంత్రం 5 నుండి వైభవంగా శ్రీ శ్రీనివాస కళ్యాణం బడునని తెలిపారు.10 బుధవారం ఉదయం 10.30 కి చక్ర స్నానం అనంతరం మధ్యాహ్నం 12 గంటలకి అన్న సమారాధన.కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించవలెనని ఆలయ కమిటీ కోరుతున్నారు.

## మణి భూషణ్‌కు సన్మానం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగరానికి చెందిన ప్రముఖ దర్శకుడు , జాతీయ అవార్డు గ్రహీత , స్వచ్ఛంద సేవ సంస్థ ఫౌండర్ , టీవీ టూరిజం అధినేత డాక్టర్ మణి భూషణ్ విశేష ప్రతిభ పాటవాలు ప్రపంచ వ్యాప్తంగా పర్యాటకుల మదిలో సుస్థర స్థానం సంపాదించుకొని, విభిన్న రంగాల్లో ఉన్న ప్రావిణ్యంతో ప్రజలను లఘు చిత్రాల ద్వార చైతన్యం తీసుకువస్తూ , ఎన్నో అవార్డులు రాష్ట్రస్థాయి , జాతీయ స్థాయి , జిల్లా స్థాయి నుండి , ప్రభుత్వ, ప్రయివేట్ ,స్వచ్ఛంద సంస్థలకు ఎన్నో ఎనలేని సేవలు అందించి, ఎంతో మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన గురుబ్రహ్మ , సమాజామిత్ర , సంఘమిత్ర , విశాఖ రత్న , విశాఖ ఆణిముత్యం , గోదావరి నంది , దర్శక మణి , దర్శక కళామణిరత్న , స్వర్ణకంకణ ధారి, ఉత్తమ పర్యాటక ప్రోత్సహకుడు , ఉత్తమ ప్రకృతి ప్రేమికుడు , జాతీయ విశిష్ట సేవ రత్న , జాతీయ పర్యాటక చిత్ర దర్శకుడు , ఉత్తమ పర్యాటక సేవ లో గౌరవ డాక్టరేట్ వంటి అనేకమైన అవార్డులతో ఎంతోమంది దేశ,విదేశీ ప్రముఖుల చేతులమీదుగా సత్కారం పొంది , విశేష ప్రతిభ తో అందరి మన్ననలు పొందుతూ , అందరికి సాయం చేస్తూ , సేవ అంటే సజీవమైన చర్య అది ఎప్పటికి అజరామరం లా ముందుకు సాగాలి, అని నిరంతరం ఆలోచించే వ్యక్తి , విశాఖ అందాలను ప్రపంచం నలుమూలల పరిచయం చేసిన ఏకైక దార్శనికుడు ,వారికీ దర్శకరత్న దాసరి నారాయణరావు గారి జయంతి సందర్భంగా టాలీవుడ్ జరుపుకుంటున్న డైరెక్టర్స్ డే వేడుకలు లో భాగంగా " బెస్ట్ టూరిజం ఫిలిం డైరెక్టర్ " అవార్డు తో డాక్టర్ మణి భూషణ్ కు విశిష్ట ఆత్మీయ సత్కారం అందజేస్తున్న ఫెడరేషన్ అఫ్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ డైరెక్టర్ సన్ మూర్తి మరియు శ్రీ సతీష్ , ఫౌండర్ సౌర్ ఫౌండేషన్ మరియు ఉన్నతిని కోరే స్నేహితులు మధ్య ఈ కార్యక్రమం స్థానిక అడ్మిన్ ఆఫీస్ ఎంవీపీ కాలనీ లో డైరెక్టర్స్ డే పార్టీ అంగరంగ వైభవంగా జరిగింది.

ఈ సందర్భంగా ఫా డైరెక్టర్ సన్ మూర్తి మాట్లాడుతూ 4 సార్లు ఉత్తమ పర్యాటక చిత్ర దర్శకుడిగా రాష్ట్ర పర్యాటక సంస్థ నుండి ముఖ్యమంత్రుల చేతులమీదుగా ప్రతిభ పురస్కారం పొంది , పర్యావరణం , భాష , పర్యాటకం , కళ, సంస్కృతి , సంప్రదాయం , దేవాలయాల పరిరక్షణ , ప్రకృతి , రహదారి భద్రతా , నీరు , పరిశుభ్రత , మానవత్వం , ప్రేమ , సాంకేతికత , విజ్ఞానం , జాతి సంపద , చరిత్ర వంటి విభిన్న అంశాలను ఇతివృత్తంగా చేసుకొని ఎన్నో అవార్డులు పొందిన చిత్రాలను తమదైన శైలి లో ఉత్తమ రచన తో దర్శకత్వం వహించి, వారు సాధించిన విజయాలకు వారే పోటీపడుతూ ఎదురులేని , ఎవ్వరికి సాధ్యం కానీ , ఏకైక పర్యాటక అభివృద్ధిని కాక్షించే సేవ తత్పరుడు , నిగర్వి , నిస్వార్థపరుడు , సమాజ శ్రేయస్సుకై అహర్నిశలు శ్రమించే శ్రామికుడు డాక్టర్ మణి భూషణ్ వారి సేవలను గుర్తించి ఈ రోజు ఫా తరుపున జాతీయ స్థాయి లో " ఉత్తమ పర్యాటక చిత్ర దర్శకుడు " అవార్డు తో సత్కరించడం ప్రతిభకు పట్టం అని కొనియాడారు . సౌర్ ఫౌండేషన్ సతీష్ సంస్థ తరుపున డాక్టర్ మణి భూషణ్ కు చిరు సత్కారం చేసారు . ఈ కార్యక్రమం లో సీఈఓ సీతారామ స్వామి , ఎడిటర్ నీరజ , హీరో ఆదిత్యభూషణ్ , హీరోయిన్ నయనిత , కృష్ణవేణి , శాంతి , సంజయ్ , శ్రీనివాస్ , జర్నలిస్ట్ బాబీ దేవ్, సూర్యనారాయణ , మురళి , మహేష్ పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసారు.

## వైభవంగా ముత్యాలమ్మ తల్లి పండుగ



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన పరవాడలో కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ బ్రాహ్మణి ముత్యాలమ్మ తల్లి అమ్మవారి పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. ఆలయం వద్ద ఏర్పాటుచేసిన భారీ అన్న సమారాధన లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి అమ్మవారి దర్శనం చేసుకున్నారు. అలాగే మాజీ జెడ్పీటిసి పైల జగన్నాథ రావు , రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అట్టా సన్యాసి అప్పారావు , సీనియర్ నాయకులు పైల సన్యాసిరావు మాస్టారు పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ముత్యాలమ్మ తల్లి ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గాజువాకలో జోరుగా బీజేపి బూత్ కమిటీల నియామకం



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** గాజువాక హైస్కూల్ రోడ్డు పెంటయ్యనగర్ అశోక్ నగర్ లో కొత్తగాజువాక మండల అధ్యక్షులు గూటూరు శంకరరావు ఆద్వర్యంలో 67వ వార్డు బూత్ స్వశక్తకరణ్ అభియాన్ కార్య క్రమంలో బాగంగా బూత్ నంబరు 177,183,199 కమిటీలను వేసి, సరల్ యాప్ నమోదు చేయడమైనది. కార్యక్రమానికి ముఖ్య అతిదిగా నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొన్నారు. బూత్ కమిటీ నాయకులకు రాబోయే ఎన్నికల్లో గెలుపే ద్యేయంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర పథకాలను ఏవిదంగా ఓటర్లకు తెలియజేయాలో వివరించారు. ఆయుస్మాన్ భారత్ ఆవాస్ యోజన ప్రతి ఒక్క పేదవారికి ఇల్లు ఉచిత బియ్యం పంపిణీ కరోన టీకాలు ఉచితంగా పంపిణీ వంటి ప్రదాని మోదీ బీజేపి ఇస్తుందన్న విషయం ప్రజలకు తెలియజేసామని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు విశ్వనాధం గరికిన.పైడిరాజు రామస్వామి రాహుల్ పేర్ల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## దూడ రాజుకు వాసుపల్లి సహాయం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు.. వాసుపల్లి. గణేష్ కుమార్, శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ వైస్ ప్రెసిడెంట్ దూడ .రాజు ఆరోగ్యం బాగోలేక ఎ.ఎన్ బీచ్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా, వాసుపల్లి. గణేష్ కుమార్ దూడ. రాజుని పరామర్శించి, మానవత్వంతో, 5000 రూపాయలు, దూడ రాజు కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు, వివేకానంద సంస్థ వారు గణేష్ కుమార్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## గోపాలపురంలో ఈ నెల 7న ఉచిత కంటి వైద్య శిబిరం

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర పరిశ్రమల శాఖమంత్రి గుడివాడ అమర్నాథ్ సహాయ సహకారాలతో అనకాపల్లి మండలం గోపాలపురం గ్రామంలో ఈ నెల 7వ తేదీ న ఉచిత కంటి వైద్య శిబిరం శంకర్ ఫౌండేషన్( విశాఖపట్నం) రాజా ఆప్టికల్ అండ్ కంటి ఆసుపత్రి అనకాపల్లి వారి అధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నట్టు అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు తెలిపారు.

ఈ ఉచిత కంటి వైద్య శిబిరం లో కంటికి సంబంధించిన అన్ని రకముల వ్యాధులకు పరీక్షలు చేస్తారని కంటికి సంబంధించిన అన్ని రకముల మందులు పంపిణీ చేస్తామని అన్నారు.

కంటి శుక్లాలు ఉన్నవారికి శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి విశాఖపట్నంలో ఉచితంగా శుక్లాల ఆపరేషన్ చేస్తారని ఆయన తెలిపారు. సుమారు 40,వేల రూపాయలు ఖర్చు అయ్యే కంటి శుక్లాల ఆపరేషన్ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా చేస్తారని ఈ అవకాశాన్ని అవసరమైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# ప్రపంచ పర్యావరణ మార్పులపై విజయవంతమైన సదస్సు



సిఒపి 28లో ఉమ్మడి నిర్ణయాలకు పునాదులు వేయడానికి ప్రతినిధుల కృషితో పీటర్స్‌బెర్గ్ క్లైమేట్ డైలాగ్ ( పర్యావరణ గోష్టి) బెర్లిన్‌లో ముగిసిందని కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పు, కార్మిక, ఉపాధి శాఖల మంత్రి భూపేందర్ యాదవ్ పేర్కొన్నారు. ప్రపంచ ఉద్గారాలలో భారీ తగ్గింపు, పునరుత్పాదక ఉత్పత్తుల విస్తరణకు ప్రపంచం కట్టుబడి ఉండాలనే లక్ష్యంపై విస్తృత ఏకాభిప్రాయం ఉందని, ఆయన తన ట్వీట్ల పరంపరలో అన్నారు.

చర్చలలో భారత్ తనతరుపు వాదాన్ని బలంగా ప్రతిపాదించిందని శ్రీ యాదవ్ అన్నారు. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ ఉద్ఘాటించినట్టుగా, ఎవరినీ వదలకుండా కలుపుకుపోవాలనే స్ఫూర్తితో న్యాయమైన, స్థోమత, సమ్మిళిత శక్తి పరివర్తనకు మద్దతు అవసరాన్ని గుర్తించడం చాలా కీలకమని ఈ కార్యక్రమంలో పునరుద్ఘాటించారు.

పర్యావరణ అనుకూల మార్గాన్ని అనుసరిస్తున్న క్రమంలో ప్రస్తుత ఇంధన వ్యవస్థలపై ఆధారపడిన స్థానిక ప్రజల ఉపాధి, స్థానిక ఆర్థిక వ్యవస్థలను పరిరక్షించేందుకు, ఆర్థిక వ్యవస్థను బహుముఖం చేయడంపై, అవసరానికి తగినట్టుగా నూతన ఉపాధులను సృష్టించడంపై దృష్టిపెట్టనున్నట్టు శ్రీ యాదవ్ తెలిపారు.

ఇంతకు ముందు, శ్రీ యాదవ్, స్ట్రాటజిక్ డైలాగ్ ఆన్ గ్లోబల్ స్టాక్ టేక్ అండ్ రోడ్ మాప్ ఫర్ గ్లోబల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ( ప్రపంచ స్టాక్‌ల అంచనాపై వ్యూహాత్మక సంభాషణ & ప్రపంచ పరివర్తనకు మార్గం) అన్న సెషన్‌ను ఉద్దేశించి ప్రసంగించారు.

ప్రపంచ స్టాక్ అంచనా ఫలితం అన్నది పర్యావరణ మార్పు ప్రభావాలు, చర్యలు, ప్రతిస్పందనలు అన్నీ పేదరిక నిర్మూలనతో సహా అభివృద్ధి చెందుతున్న దేశాల అభివృద్ధి ప్రాధాన్యతలపై ఎలాంటి ప్రభావాన్ని చూపుతాయి అనే దానిపై దృష్టి పెట్టాలో కేంద్ర మంత్రి పట్టి చూపారు.

తొలి జిఎస్‌టి ఫలితం సుస్థిర జీవనశైలితో పాటు స్థిరమైన వినియోగంపై, మరింత అంతర్జాతీయ సహకారానికి సంబంధించిన సందేశాన్ని నేషనల్లీ డిటర్మైన్డ్ కంట్రిబ్యూషన్స్ (ఎన్‌డిసి- జాతీయంగా నిర్ణయించిన తోడ్పాటు)తదుపరి రౌండ్‌లో వెల్లడించే యత్నం చేయాలని ఆయన అన్నారు.

# 'ఫుడ్ స్ట్రీట్ ప్రాజెక్ట్'పై ఆరోగ్య మంత్రి సమీక్ష

కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియా ఆరోగ్య మంత్రిత్వ శాఖ- భారత ఆహార భద్రత ప్రమాణాల అథారిటీ (ఎఫ్ఎస్ఎస్ఏఐ) సీనియర్ అధికారులతో దేశవ్యాప్తంగా 100 ఆరోగ్యకరమైన, పరిశుభ్రమైన ఫుడ్ స్ట్రీట్స్ ను అభివృద్ధి చేయడానికి 'ఫుడ్ స్ట్రీట్ ప్రాజెక్ట్'ను సమీక్షించారు. ఈ ప్రాజెక్ట్ లక్ష్యం ఆహార వ్యాపారాలు, కమ్యూనిటీ సభ్యులలో సురక్షితమైన, ఆరోగ్యకరమైన ఆహార పద్ధతులను ప్రోత్సహించడం, తద్వారా ఆహారం ద్వారా వచ్చే అనారోగ్యాలను తగ్గించడం, మొత్తం ఆరోగ్య ఫలితాలను మెరుగుపరచడం.

ఫుడ్ స్ట్రీట్ ను అమలు చేయడానికి, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్హెచ్ఎం) దేశవ్యాప్తంగా వివిధ ప్రదేశాలలో ఇటువంటి 100 ఫుడ్ స్ట్రీట్‌లకు ప్రోత్సహించాడనికి పైలట్ ప్రాజెక్ట్‌గా ఫుడ్ స్ట్రీట్‌కి 1 కోటి రూపాయలు చొప్పున ఇస్తుంది. ఎఫ్ఎస్ఎస్ఏఐ మార్గదర్శకాల ప్రకారం ఈ ఫుడ్ స్ట్రీట్‌ల బ్రాండింగ్ జరగాలనే షరతుతో, ఎన్హెచ్ఎం కింద గ్రాంట్ 60:40 లేదా 90:10 నిష్పత్తిలో ప్రణాళిక చేయడం అయింది.

సురక్షితమైన తాగునీరు, చేతులు కడుక్కోవడం, టాయిలెట్ సౌకర్యాలు, సాధారణ ప్రాంతాలలో టైల్డ్ ఫ్లోరింగ్, తగిన ద్రవ, ఘన వ్యర్థాల తొలగింపు, డస్ట్‌బిన్‌ల ఏర్పాటు, బిల్‌బోర్డ్‌లను ఉపయోగించడం, శాశ్వత స్వభావం సంకేతాలు వంటి కార్యకలాపాలకు ఆర్థిక సహాయం అందించడం జరుతుంది.

ఎఫ్ఎస్ఏఐ సాంకేతిక మద్దతుతో పాటు గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంఓహెచ్ యుఏ)తో కలిసి ఎన్హెచ్ఎం ద్వారా ఈ కార్యక్రమం అమలు అవుతుంది. ఫుడ్ స్ట్రీట్‌ల డిజైన్ లు, ఎస్ఓపి రూపకల్పన, విపత్తు విశ్లేషణ, ప్రోటోకాల్ కింద శిక్షణ అందించడం సాంకేతిక సహాయంలో ఉంటాయి.

ఫుడ్ స్ట్రీట్ భారతీయ ఆహార సంస్కృతిలో అంతర్భాగంగా ఉంది. భారతీయ ఆహార ఆర్థిక వ్యవస్థను నిలబెట్టడంలో అపారమైన పాత్రను పోషించింది. ఇది లక్షలాది మంది భారతీయులకు సరసమైన, రుచికరమైన ఆహారాన్ని అందించడమే కాకుండా దేశ ఆర్థిక వృద్ధికి దోహదపడుతుంది. వేగవంతమైన పట్టణీకరణతో, స్ట్రీట్ ఫుడ్ హబ్‌లు ఆహారాన్ని సులభంగా యాక్సెస్ చేయడానికి దారితీశాయి. అయితే ఈ హబ్‌లలో ఆహార భద్రత, పరిశుభ్రత ఆందోళన కలిగించే అంశాలు.

ఫుడ్ స్ట్రీట్ హబ్‌ల కోసం పరిశుభ్రత, ఆహార భద్రత ప్రమాణాల ప్రోటోకాల్‌లను మెరుగుపరచడానికి ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ వివిధ చర్యలు తీసుకుంది. ఈ కార్యక్రమాలలో ఫుడ్ హ్యాండ్లర్‌లకు శిక్షణ, స్వతంత్ర థర్డ్-పార్టీ ఆడిట్‌లు, ఈట్ రైట్ ఇండియా ఉద్యమం క్లీన్ స్ట్రీట్ ఫుడ్ హబ్ చొరవ కింద ధృవీకరణ ఉన్నాయి.

## ఇవిఎంలకు పటిష్ట భద్రత

**విజయనగరం:** ఇవిఎం గోదాములవద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. నెల్లిమర్లలో ఉన్న ఈవిఎం గొడౌన్లను ఆమె గురువారం తనిఖీ చేశారు. మొత్తం మూడు గోదాములను క్షుణ్ణంగా పరిశీలించారు. అక్కడి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. భవనం పైభాగంలో అసంపూర్తిగా ఉన్న నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. భవనంలోని సిసి కెమేరాలను మరమ్మతు చేయించి, వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. వేర్వేరు గోదాముల్లో ఉన్న ఈవిఎంలను ఒకే భవనంలోకి తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు, నెల్లిమర్ల తాశిల్దార్ రమణరాజు, ఎంపిడిఓ జి.గిరిబాల, మున్సిపల్ కమిషనర్ బాలాజీ ప్రసాద్, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ నీలకంఠరావు, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# బజరంగ్ దళ్ నిషేధం గురించి కాంగ్రెస్ ప్రకటనపై వివాదం

కర్ణాటకలో బీజేపీకి దెబ్బకు దెబ్బ అనే పరిస్థితి ఎదురైంది. బజ్‌రంగ్ దళ్‌ను నిషేధిస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని లక్ష్యంగా చేసుకునేందుకు బీజేపీ ప్రయత్నిస్తోంది.

కాంగ్రెస్‌పై మాటల దాడికి స్వయంగా ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వం వహించడంతో అక్కడ ఎన్నికల ప్రచారం వేడెక్కింది.

మే 10వ తేదీన కర్ణాటక శాసన సభ ఎన్నికలు జరగనున్నాయి.

విశ్వ హిందూ పరిషత్ (వీహెచ్‌పీ) యువజన విభాగమైన బజ్‌రంగ్ దళ్‌ను పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పీఎఫ్ఐ)తో కాంగ్రెస్ పార్టీ పోల్చడంపై బీజేపీ నాయకులు మండిపడుతున్నారు.

పీఎఫ్ఐని బీజేపీ నేతలు తీవ్రవాద సంస్థగా పిలుస్తారు. భారత్‌లో ఇప్పటికే పీఎఫ్ఐ సంస్థపై కేంద్ర ప్రభుత్వం నిషేధం విధించింది.

అంతకుముందు రోజు, ఉమ్మడి పౌర స్మృతి (యూనిఫామ్ సివిల్ కోడ్-యూసీసీ)ని తీసుకొస్తామని బీజేపీ తమ మేనిఫెస్టోలో హామీ ఇవ్వడం పట్ల కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా విరుచుకుపడింది.

గత అయిదు రోజులుగా కర్ణాటకలో ప్రతీరోజూ మూడు నుంచి నాలుగు ఎన్నికల ర్యాలీల్లో ప్రధాని మోదీ పాల్గొంటున్నారు. ఎన్నికల ప్రచారంలో ఆయన తన వైఖరిని మార్చారు. తమ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి మాట్లాడకుండా తన దృష్టినంతా హనుమాన్, బజ్‌రంగ్ దళ్‌పైకి మళ్లించారు.

''గతంలో వారు శ్రీరాముడిని (అయోధ్యలో) బంధించారు. అప్పుడు వారికి రాముడు సమస్యగా అనిపించాడు. ఇప్పుడు బజ్‌రంగ్‌బలి పేరును స్మరించేవారిని బంధించాలని అనుకుంటున్నారు'' అని మోదీ అన్నారు.

కాంగ్రెస్ తాజా చర్యలు, తీవ్రవాదం పట్ల వారి బుజ్జగింపు విధానానికి కొనసాగింపు అని ఆయన వ్యాఖ్యానించారు.



మరోవైపు కాంగ్రెస్ కూడా ఎదురుదాడి చేసింది. ''కోట్లాది మంది హనుమాన్ భక్తులకు ప్రధాని మోదీ క్షమాపణ చెప్పాలి. మనల్ని కాపాడేది హనుమంతుడే. మా హృదయాల్లో కొలువై ఉన్న జజ్‌రంగ్ బలిని మీరు బజ్‌రంగ్ దళ్‌తో పోలుస్తూ అవమానించారు. అవమానించడానికి ఒక హద్దు ఉంటుంది'' అని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పవన్ ఖేరా అన్నారు.

2008లో మంగళూరులో చర్చ్‌లపై జరిగిన దాడిలో కర్ణాటకలోని బజ్‌రంగ్ దళ్ ప్రమేయం ఉంది. అక్కడ తొలిసారిగా బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన కొన్ని నెలలకే ఈ ఘటన జరిగింది.

గోసంరక్షణ పేరుతో బెదిరింపులకు పాల్పడుతున్నారనే ఆరోపణలతో బజ్‌రంగ్ దళ్ కార్యకర్తలపై కేసులు నమోదయ్యాయి.

ఉడిపిలో బీజేపీ యువ మోర్చా సభ్యుడొకరు, ఒక చిన్న వ్యాన్‌లో పశువులను తరలిస్తుండగా మరణించారు.

కలిసి పార్టీలు చేసుకుంటున్న లేదా బస్సులలో వెళ్తున్న యువతీ యువకులను మోరల్ పోలీసింగ్ పేరిట ఇబ్బంది పెట్టారంటూ బజ్‌రంగ్ దళ్ కార్యకర్తలపై అనేక కేసులు దాఖలు అయ్యాయి.

**ప్రధాన సమస్యలకు దూరంగా**

కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోను పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విడుదల చేశారు. మేనిఫెస్టోలో కాంగ్రెస్ 5 హామీలను పేర్కొంది.

200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, కుటుంబ పెద్దగా వ్యహరిస్తోన్న మహిళలకు నగదు, డిగ్రీ లేదా డిప్లొమా పూర్తి చేసిన వారికి రెండేళ్ల వరకు భత్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రిజర్వేషన్ పరిమితిని 50 నుంచి 75 శాతానికి పెంచడంతో పాటు బీజేపీ రద్దు చేసిన 4 శాతం ముస్లిం కోటాను పునరుద్ధరిస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొంది.

గ్రామ దేవతల కోసం రూ. 20 వేల ఇస్తామని ప్రకటించింది. రాష్ట్రంలోని 1.8 లక్షల గుళ్లకు ఇది వర్తిస్తుందని చెప్పింది.

ఏప్రిల్ 29 నుంచి కర్ణాటకలో 30-35 బహిరంగ సమావేశాల్లో పాల్గొన్న మోదీ, కాంగ్రెస్ నాయకులు పలు సందర్భాల్లో చేసిన వివాదాస్పద వ్యాఖ్యల గురించి ప్రస్తావించారు.

ఖర్గే మొదట ఆయనను ఒక విషపూరిత పాముగా పిలిచారు. మూడు రోజుల అనంతరం చిట్టాపూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న ప్రియాంక్ ఖర్గే ఆయనను ''విలువలేని పుత్రుడు'' అని అన్నారు. వీరిద్దరూ ఈ వ్యాఖ్యలు చేయడానికి ముందు కాంగ్రెస్ పార్టీ, రాష్ట్రంలోని సమస్యలపై మాట్లాడుతూ ఉండేది.

ప్రధాని మోదీని మణిశంకర్ అయ్యర్ ''చాయ్ వాలా'' అనే పిలిచినప్పుడు ఎదురైన పరిస్థితులను ఇప్పుడు కాంగ్రెస్ కూడా ఎదుర్కోనుందా అని రాజకీయ వర్గాల్లో చర్చ మొదలైంది.

అయ్యర్ చేసిన ఆ వ్యాఖ్య బీజేపీకి భారీ ప్రచారాన్ని తెచ్చిపెట్టింది.

**'మోదీ పోలిక సరికాదు"**

జాగ్రన్ లేక్‌సిటీ యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ సందీప్ శాస్త్రి బీబీసీతో మాట్లాడుతూ, ''కాంగ్రెస్ పార్టీ తమకు విధేయులుగా ఉన్న, సెక్యులర్ ఎజెండాను అనుసరించే మద్దతుదారులకు ప్రాధాన్యత ఇస్తోంది. కానీ, ఇది ప్రత్యర్థులకు అవకాశం ఇవ్వడం లాంటిది. చాలా నెలలుగా కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికలకు తమ ఎజెండాను రూపొందిస్తోంది. ఇప్పుడు ఎన్నికల ప్రచారంలో బీజేపీ లేవనెత్తుతున్న అంశాలకు కాంగ్రెస్ బదులిస్తోంది. ఇది ఇలాగే కొనసాగితే చివరి ఆరు రోజుల ఎన్నికల ప్రచారం మరింత క్లిష్టంగా మారుతుంది'' అని బీబీసీతో భోపాల్‌లోని జాగ్రన్ లేక్‌సైడ్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్, ప్రొఫెసర్ సందీప్ శాస్త్రి అన్నారు.

ప్రధాని నరేంద్ర మోదీ, బజరంగ్‌దళ్‌ని బజరంగ్ బలితో పోల్చడం సరికాదని మైసూర్ యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ ముజఫర్ అసాదీ అన్నారు.

''హనుమాన్ చాలీసాను పారాయణం చేసే ప్రతీ వ్యక్తీ బజ్‌రంగ్ దళ్‌కు చెందినవారై ఉండక్కర్లేదు. కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరించిన వారందరిపై కఠిన వైఖరిని అవలంబించింది. అయితే, అందులో ఒక సంస్థ లేదా పార్టీ పేరును ప్రస్తావించి ఉండకూడదు. మోదీపై విమర్శల విషయంలో కూడా కాంగ్రెస్ కాస్త నిగ్రహం పాటించి ఉండాల్సింది'' అని ఆయన అన్నారు.

ఉగాది, గణేష్ చతుర్థి, దీపావళి సందర్భంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తామన్న బీజేపీ హామీపై కూడా అసదీ ప్రశ్నలు లేవనెత్తారు.

" రాష్ట్రమంతా జరుపుకునే సంక్రాంతి లేదా మారమ్మ పండుగకు బీజేపీ ఇలాంటి సౌకర్యాన్ని కల్పించలేదు. కేవలం ఆ మూడు పండుగలకే గ్యాస్ ఇస్తామని చెప్పింది. ఇందులో మతపరమైన భావం ఉంది. కర్ణాటకలోని ప్రతీ గ్రామంలో, మారమ్మ గుడి ఉన్న ప్రతీ చోట మారమ్మ పండుగను జరుపుకుంటారు'' అని అన్నారు.

**అసలైన సమస్యలు**

గత 15 ఏళ్లుగా నిరుద్యోగం, ధరల పెరుగుదల, పేదరికం వంటివి అతిపెద్ద సమస్యలుగా ఉన్నాయని ప్రొఫెసర్ శాస్త్రి అన్నారు.

''ఓటు వేసేటప్పుడు ఓటరు మనసులో ఏముంటుందో ఊహించడం నాలాంటి రాజకీయ విద్యార్థికి చాలా కష్టం. నిరుద్యోగం, పేదరికం, ధరల పెరుగుదల వంటి ఈ మూడు ప్రధాన సమస్యలతో ప్రజల జీవితాలు ప్రభావితం అయ్యాయి. ఓటు వేసే సమయంలో ఓటరు ఈ మూడు సమస్యల గురించి ఆలోచించి ఓటు వేస్తాడా? అనేది చెప్పడం చాలా కష్టం'' అని ఆయన వివరించారు.

ప్రొఫెసర్ శాస్త్రి, లోక్‌నీతి నెట్‌వర్క్ సహ డైరెక్టర్ కూడా. ప్రజల మానసిక స్థితిపై లోక్‌నీతి నెట్‌వర్క్ సర్వే చేసింది. ఈ సర్వే ఫలితాల్లో ప్రజల్లో వర్గ విభేదాలు ఉన్నట్లు స్పష్టంగా కనిపిస్తున్నాయని వారు చెబుతున్నారు.

''సంపన్నులు, బీజేపీ వైపు మొగ్గుతున్నారు. ఆర్థికంగా బలంగా లేని వారు కాంగ్రెస్ వైపు మళ్లుతున్నారు. ఎన్నికలకు చాలా కాలం ముందే ఈ రెండు వర్గాల వారు తాము ఏ పార్టీకి మద్దతు ఇవ్వాలో నిర్ణయించుకున్నారనేది దీన్ని బట్టి అర్థం అవుతుంది'' అని శాస్త్రి చెప్పారు.







# అనకాపల్లి వైద్యాలయంపై పీలా సెల్ఫీ ఛాలెంజ్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి ఎన్టీఆర్ వైద్యాలయం పై మంత్రి గుడివాడకు, ఎంపీ సత్యవతి కీ అనకాపల్లి మాజీ శాసనసభ్యుడు పీలా గోవింద సత్యనారాయణ సెల్ఫి ఛాలెంజ్ విసిరారు. వైద్యాలయంలోఒక పక్క అంబులెన్సులు లేక ప్రజల ప్రాణాలు పోతుంటే 40లక్షల రూపాయల ఎంపీ ల్యాండ్స్ ప్రజాధనంతో కొన్న అంబులెన్సును మూలాన పెట్టడం దారుణం అని మాజీ శాసనసభ్యులు నియోజక వర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ అన్నారు . కమిషన్ల కోసం మంత్రి గుడివాడ అమర్నాథ్ ప్రైవేట్ స్కానింగ్ సెంటర్లతో కుమ్మక్కైతే ఎంపీ భీసెట్టీ సత్యవతి ప్రైవేట్ అంబులెన్సులతో కుమ్మక్కైయ్యారు అని నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా ఆరోపించారు. ఎంపీ సత్యవతి ఎంపీ ల్యాండ్స్ ను దుర్వినియోగం చేస్తున్నారు అని ఆరోపించారు.కమిషన్ల కోసమే వీరిద్దరూ ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రిని నిర్వీర్యం చేస్తున్నారాని అన్నారు. 4సంవత్సరాలు నుండి సిటీ స్కాన్ పనిచేయడం లేదని మంత్రి గుడివాడ అమర్నాథ్ కు ఇది కనిపించడం లేదా అని ప్రశ్నించారు. నెలకు లక్షల రూపాయలు ప్రైవేట్ స్కానింగ్ సెంటర్ల నుండి మంత్రి గుడివాడ అమర్నాథ్ కు కమిషన్లు వెళ్ళడం వలనే ఎన్టీఆర్ ఆసుపత్రిని గాలికి వదిలేశారు అని ఆరోపించారు. గురువారం అనకాపల్లి పట్టణంలో జిల్లా ఆసుపత్రిలో మంత్రి గుడివాడ అమర్నాథ్ కు, ఎంపీ సత్యవతి కి ఆయన సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. ప్రైవేటు అంబులెన్సులతో కుమ్మక్కై ప్రజలను ఆసుపత్రి సూపర్డెంట్ దోచుకుంటున్నారు అని ఆరోపించారు. వెంటనే సిటీ స్కాన్ ను మరమ్మత్తులు జరిపించి ప్రజలకు అందుటులోకి తీసుకు రావాలని డిమాండ్ చేశారు. మంత్రి గుడివాడ అమర్నాథ్ కు చేతకాకపోతే సొంత డబ్బులతో సిటీ స్కాన్‌ను మరమ్మత్తులు చేస్తాం అని గోవిందా సత్యనారాయణఅన్నారు.

# బ్యాంకు ఉద్యోగులకు కేంద్రం గుడ్‌న్యూస్ చెప్పనుందా..?



ప్రభుత్వ బ్యాంకు ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం త్వరలో శుభవార్త చెప్పనున్నట్లు తెలుస్తోంది. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న వారానికి ఐదు రోజుల పని దినాలను కేంద్ర ఆర్థిక శాఖ అతి త్వరలోనే అమలు చేయనున్నట్లు సమాచారం. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్ల మీడియా సంస్థల కథనాలు వెల్లడించాయి.

ప్రభుత్వ రంగ బ్యాంకు ఉద్యోగులకు వారానికి ఐదు రోజుల పనిదినాలను కల్పించేందుకు భారత బ్యాంకుల సంఘం (ఐబీఏ) కేంద్రానికి ఓ ప్రతిపాదన పంపింది. ఈ అంశం చాలాకాలంగా పెండింగ్‌లో ఉండగా.. త్వరలోనే దీనికి ప్రభుత్వం ఆమోదం తెలపనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు వేజ్ బోర్డు సవరణలు చేసి కేంద్ర ఆర్థిక శాఖ నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు సదరు మీడియా కథనాలు తెలిపాయి.

కరోనా నేపథ్యంలో వారానికి ఐదు రోజుల పని విధానాన్ని అమలు చేయాలని బ్యాంకు ఉద్యోగుల యూనియన్లు డిమాండ్ చేశాయి. అయితే ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (ఐబీఏ) ఇందుకు తిరస్కరించి.. వేతనంలో 19 శాతం పెంచుతామని ఆఫర్ చేసింది. కానీ యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ ఇందుకు అంగీకరించలేదు. తమకు వారానికి ఐదు రోజుల పని విధానాన్ని అమలు చేయడంతో పాటు పింఛను, ఇతర డిమాండ్లతో ఈ ఏడాది జనవరిలో రెండు రోజుల సమ్మెకు పిలుపునిచ్చింది. అయితే కొన్ని కారణాల వల్ల అ సమ్మెను వాయిదా వేసింది.

అనంతరం, ఈ ఏడాది ఫిబ్రవరిలో బ్యాంకు యూనియన్లతో ఐబీఏ చర్చలు జరిపింది. వారానికి ఐదు రోజుల పని విధానం డిమాండ్‌ను తాము పరిగణనలోకి తీసుకుంటామని ఐబీఏ తెలిపింది. అయితే అందుకు బదులుగా ఉద్యోగుల రోజువారీ పనిగంటలను 40 నిమిషాలు పెంచుతామని పేర్కొంది. ఇందుకు బ్యాంకు యూనియన్లు అంగీకరించడంతో.. ఐబీఏ తాజాగా ఐదు రోజుల పనిపై కేంద్రానికి ప్రతిపాదనలు చేసినట్లు సమాచారం. ఒకవేళ ఇది అమల్లోకి వస్తే.. బ్యాంకు ఉద్యోగులు ఇకపై ఉదయం 9.45 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పనిచేయాల్సి వస్తుందని మీడియా కథనాలు పేర్కొన్నాయి. ప్రస్తుతం బ్యాంకు ఉద్యోగులకు ప్రతినెలా రెండు, నాలుగో శనివారాలు సెలవు దినాలే.

# వైద్యకళాశాల భవనాలను త్వరగా పూర్తిచేయాలి



**విజయనగరం:** ప్రభుత్వ వైద్యకళాశాల భవనాలను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. స్థానిక ట్రైబల్ యూనివర్సిటీ సమీపంలో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాలను ఆమె గురువారం ఆకస్మికంగా సందర్శించారు. తరగతి గదులు, సెమినార్ హాలు, హాస్టల్ తదితర భవనాల నిర్మాణాన్ని, వాటి నాణ్యతను, ఇతర సదుపాయాల కల్పనను పరిశీలించారు. ఇప్పటివరకు జరిగిన ఖర్చు, చేసిన పనులు, బిల్లుల పరిస్థితి, సిమ్మెంట్, ఐరన్, ఇసుక సరఫరా, పనివారి సంఖ్య తదితర అంశాలపై కలెక్టర్ ఆరా తీశారు.

ఎపి ఎంఎస్ఐడిసి అధికారులు ఆయా భవనాల పురోగతిని కలెక్టర్‌కు వివరించారు. తరగతి గదుల నిర్మాణం పూర్తి అయ్యిందని, విద్యుత్ వైరింగ్, ప్లంబింగ్, ఫ్లోరింగ్, వెలుపల గోడలకు ప్లాస్టింగ్ పనులు మాత్రమే మిగిలి ఉన్నాయని తెలిపారు. మరో రెండు నెలల్లో పనులను పూర్తి చేస్తామని చెప్పారు. కళాశాలకు నీటి సదుపాయం కోసం సంప్‌ట్యాంకును నిర్మించామని, తాత్కాలికంగా మున్సిపాల్టీ నుంచి రోజుకు సుమారు 35వేల లీటర్ల నీటిని ఇప్పించాలని అధికారులు కోరారు. మెడికల్ కాలేజీకి నీటి అవసరాలను శాశ్వతంగా కల్పించేందుకు చంపావతి నదినుంచి పైప్‌లైన్ వేసేందుకు రూ.10కోట్లు ఖర్చుతో ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయని వివరించారు.

కలెక్టర్ నాగలక్ష్మి స్పందిస్తూ, మున్సిపాల్టీనుంచి తాత్కాలికంగా నీటిని ఇప్పించేందుకు వెంటనే సంబంధిత అధికారులతో చర్చిస్తానని చెప్పారు. శాశ్వత పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తరగతి భవనాల నిర్మాణం దాదాపు పూర్తి అయినప్పటికీ, ఇతర పనులు పెండింగ్ ఉన్నాయని, వాటిని పూర్తిచేసేందుకు నిపుణులైన పనివారి సంఖ్యను పెంచాలని సూచించారు. భవన నిర్మాణ పనులను, రహదారిని వీలైనంత త్వరగా పూర్తి చేసి, ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో డిఆర్‌ఓ ఎం.గణపతిరావు, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ పద్మలత, ఎపిఎంఎస్ఐడిసి సూపరింటెండెంట్ ఇంజనీర్ అంకమ్మ చౌదరి, ఇఇ సత్య ప్రభాకర్, విశాఖ ఎస్ఈ శివశంకర్, తాశిల్దార్ సిహెచ్.బంగార్రాజు, నాగార్జున కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# సంక్షేమ క్యాలెండర్ విడుదల చేసిన డిప్యూటీ స్పీకర్



**విజయనగరం:** దేశంలో ఎక్కడా లేని విధంగా ఏడాది పొడవునా ఏ నెలలో ఏ సంక్షేమ పథకాల లబ్ది అందిస్తున్నామనేది సంక్షేమ క్యాలెండర్ ద్వారా ముందుగానే ప్రకటించి తదనుగుణంగా ఆయా పథకాలను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందని ఉప సభాపతి శ్రీ కోలగట్ల వీరభద్రస్వామి అన్నరు. సంక్షోభాలెన్ని వున్నా చెప్పిన సమయానికి పథకాలను అందించడం శ్రీ వై.ఎస్.జగన్‌కు తప్ప మరెవ్వరికీ సాధ్యం కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన సంక్షేమ క్యాలెండర్‌ను ఉప సభాపతి శ్రీ కోలగట్ల వీరభద్రస్వామి గురువారం తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మేనిఫెస్టోలో చెప్పిన 98.44 శాతం హామీలను ఇప్పటికే ప్రభుత్వం అమలు చేసిందన్నారు.

ఈ ఏడాది ఏప్రిల్ నుంచి మార్చి 2024 వరకు రాష్ట్ర ప్రభుత్వం వివిధ వర్గాల వారికి నెలవారీగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలతో సంక్షేమ క్యాలెండర్‌ను రూపొందించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారి డి.రమేష్, ఏ.వి.సూపర్‌వైజర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రైట్ స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు అభినందనీయం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఉమ్మడి విశాఖ జిల్లాతో పాటు గోదావరి జిల్లాల్లోనూ పలు శిక్షణా కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న బ్రైట్ గుడ్ బాయ్స్ సంస్థ సేవలు అభినందనీయమని 82 వ వార్డు కార్పొరేటర్ మందపాటి సునీత పేర్కొన్నారు. అనకాపల్లి 82 వ వార్డు గాంధీనగర్ ఇన్కమ్ టాక్స్ వీధిలో ఉన్న బ్రైట్ స్వచ్ఛంద సంస్థ ప్రధాన కార్యాలయంలో గురువారం సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత వేసవి శిక్షణ కార్యక్రమాలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు మందపాటి జానకి రామరాజు తో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధి లక్ష్యంగా నిరుద్యోగ యువత, మహిళలకు బ్రైట్ స్వచ్ఛంద సంస్థ పలు శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తాందన్నారు. ఎన్నో మంచి కార్యక్రమాలు నిర్వహిస్తూ జాతీయ, అంతర్జాతీయ స్థాయి గుర్తింపు పొందిన బ్రైట్ స్వచ్ఛంద సంస్థ తన వార్డులో ఉండడం ఆనందదాయకమన్నారు. బ్రైట్ స్వచ్ఛంద సంస్థ నిర్వహించే అన్ని కార్యక్రమాలకు తమ వంతు సహాయ సహకారాలను అందజేస్తామన్నారు. వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు మాట్లాడుతూ బ్రైట్ స్వచ్ఛంద సేవా సంస్థకు ప్రభుత్వ పరంగా అందాల్సిన సహకారాన్ని అందజేయడానికి సహకరిస్తామన్నారు. బ్రైట్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు శివ శంకర్ మాస్టారు కృషి అందరికీ ఆదర్శనీయమన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనకాపల్లి ప్రధాన శాఖ చీఫ్ మేనేజర్ లక్ష్మీపతి,బ్రైట్ స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కాళ్ల శివశంకర్, కార్యదర్శి తాటిపూడి జయశ్రీ, గాంధీనగరం అభివృద్ధి కమిటీ సభ్యులు కొండూరు రవీంద్రనాథ్, బిఎల్ఎన్ శర్మ, సంస్థ ప్రతినిధులు, శిక్షణకు హాజరైన అభ్యర్థులు పాల్గొన్నారు.

# కవగుంటలో పారిశుధ్యంకై సర్పంచ్ కృషి



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** రావి కమతం మండలం కవగుంట గ్రామంలో ప్రధానంగా పారిశుధ్య పనులు పై ఎక్కువ దృష్టి పెట్టడం జరిగిందని సర్పంచ్ దానరి సూర్య కుమారి వరహాలు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం గ్రామంలో రొబ్బా భగవంతుల దొర ఇంటి దగ్గర నుంచి సారిక వెంకట రమణ ఇంటి వరకు డ్రైన్ లో పూడిక పోయిన చెత్త చెదారం, గడ్డి మొత్తం తొలగించడం జరిగిందన్నారు. రానున్న వర్షాకాలం దృష్ట్యా ముందస్తు చర్యగా గ్రామంలో పూడుకుపోయిన చెత్తాచెదారం, అంతా తొలగించాలన్న ఆలోచనతో ఈ పనుల ను వేగవంతం చేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామంలో ఏ ఒక్కరికి జబ్బులు, జ్వరాలు, అంటు రోగాలు మొదలైనవి ఏ ఒక్కరికి సోక కూడదన్న ఉద్దేశంతో ఈ పనులను త్వరిత గతిన చేపడుతున్నట్లు తెలిపారు. అలాగే మురికి కాలువలన దోమలు కూడా విచ్చలవిడిగా సంచరించే పరిస్థితి ఉంటుంది కాబట్టి వాటిని నివారించడానికి పారిశుధ్యం చాలా ముఖ్యమని గమనించిన సర్పంచ్ గ్రామంలో ఒక్కొక్క రోజు ఒక్కొక్క ఏరియాలో ఈ పనులను చేపడుతున్నట్లు తెలిపారు. పారిశుద్ధ్య పనులకు ప్రత్యేకమైనటువంటి నిధులు కేటాయించాలని సర్పంచ్ కోరారు.

# ఘనంగా ముత్యాలమ్మ తల్లి పండగ



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** మండలంలో గుమ్మాలపాడు గ్రామంలో గ్రామ దేవత ముత్యాలమ్మ పండగ మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. పండగకు అన్ని పార్టీల ముఖ్య నాయకులను ఆహ్వానించి గ్రామ దేవతను దర్శింప చేయించారు. గ్రామంలో భారీ విద్యుత్ అలంకరణ, పలు సాంస్కృతిక కార్యక్రమాలతో పండగను గ్రామస్తులు ఉత్సాహభరితంగా జరుపుకున్నారు. గురువారం తెల్లవారుజామున నుంచి భక్తులు ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకొని మొక్కలు చెల్లించుకున్నారు. అక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ, గ్రామ పెద్దలు, కమిటీ వారు చర్యలు చేపట్టారు.







# ఈ పండ్లు, కూరగాయలు మరియు మసాలాలు మీ ఆరోగ్యానికి మంచిది



పర్యావరణ కాలుష్యం, జంక్ ఫుడ్ మరియు అనియంత్రిత జీవితం మధ్య, శరీరం బలంగా ఉంటుందా లేదా ఆరోగ్యం చెడుతుందా అనేది మీరు తీసుకునే ఆహారం ఎలాంటి ప్రభావం చూపుతుంది అనే దానిపై చాలా వరకు ఆధారపడి ఉంటుంది. ఎందుకంటే శరీరం పనిచేయడానికి సహాయపడే ఇంధనాన్ని ఆహారం మాత్రమే నిల్వ చేస్తుంది.

కాబట్టి, మిత్రులారా, మీరు మీ ఆయుష్షును పెంచుకోవడంతో పాటు మీ శరీరాన్ని వివిధ వ్యాధుల నుండి రక్షించుకోవాలనుకుంటే, ఈ కథనంలో చర్చించిన ఆహారాలను తినడం మర్చిపోవద్దు! మరియు మీరు దీన్ని చేయగలిగితే, ఏ వ్యాధి మీ దగ్గరకు రావడానికి ధైర్యం చేయదని మీరు చూస్తారు. దానితో పాటు, ఇన్ఫెక్షన్ రిస్క్ కూడా తగ్గుతుంది.

కాబట్టి ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే, పెద్ద మరియు చిన్న వివిధ వ్యాధులకు వ్యతిరేకంగా గుడ్ బై చెప్పగల ఆహారాలు ఈ క్రింది జాబితాలోనివి మరి ఆ ఆహారాలు ఏమిటో తెలుసుకోవాలనుందా?

1. **పుట్టగొడుగులు:** వివిధ వ్యాధుల నుండి రక్షించడంలో ప్రత్యేక పాత్ర పోషించే వ్యాధులలో పుట్టగొడుగులు ఒకటి. వాస్తవానికి, ఈ సహజ పదార్థంలో ఉన్న అనేక ప్రయోజనకరమైన భాగాలు తెల్ల రక్త కణాల పనితీరును మెరుగుపరుస్తాయి. తత్ఫలితంగా, సంక్లిష్టమైన లేదా సాధారణమైన ఏ వ్యాధి కూడా శరీరంలోని రోగనిరోధక శక్తిని విచ్ఛిన్నం చేసి శరీరంలోకి ప్రవేశించదు. ఫలితంగా, వ్యాధి కారణంగా శరీరం విచ్ఛిన్నమయ్యే ప్రమాదం తగ్గుతుంది.

2. **జామ్(నేరేడు పండ్లు లేదా బెర్రీలు):** మీరు విన్నది నిజమే మిత్రమా! ఈ చిన్న పండు నిజానికి వివిధ వ్యాధుల నుండి శరీరాన్ని రక్షించడంలో ప్రత్యేక పాత్ర పోషిస్తుంది. నిజానికి, జామ్ శరీరంలో ఉండే విటమిన్లు సి, ఇ మరియు అనేక యాంటీఆక్సిడెంట్లు ఈ పనిలో అనేక విధాలుగా సహాయపడతాయి. కాబట్టి నేను చెప్తున్నాను మిత్రమా, ఇలాంటి విషపూరిత వాతావరణంలో మీరు మీ శరీరాన్ని కాపాడుకోవాలనుకుంటే, ప్రతిరోజూ ఒక గిన్నె జామ్ తినడం మర్చిపోకండి!

3. **నారింజ మరియు నిమ్మకాయలు:** పాటి నిమ్మ, మౌసంబి నిమ్మ మరియు నారింజ నిమ్మకాయలను వైద్య పరిభాషలో సిట్రస్ పండ్లు అంటారు. ఈ పండ్లలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది, ఇది తెల్ల రక్త కణాల ఉత్పత్తిని పెంచుతుంది. ఫలితంగా, వ్యాధిని నివారించడానికి శరీరం లోపల నిరంతరం పనిచేసే సైనిక్‌ల సామర్థ్యం పెరుగుతుంది. మరియు అది జరిగితే, ఏ వ్యాధి కాటు వేయలేని స్థాయిలో శారీరక బలం పెరుగుతుంది.

4. **రంగు బంగాళదుంపలు:** ఈ కూరగాయలలో ఉండే బీటా-కెరోటిన్ మరియు వివిధ ప్రయోజనకరమైన యాంటీఆక్సిడెంట్లు శరీరంలోకి ప్రవేశించిన తర్వాత, శరీరం యొక్క రోగనిరోధక వ్యవస్థ బలంగా మారడానికి ఎక్కువ సమయం పట్టదని అనేక అధ్యయనాలు చూపిస్తున్నాయి. మరియు ఇది జరిగినప్పుడు, ఏ వ్యాధి మరణాన్ని అధిగమించదు, ఇంకా ఏమి చెప్పాలి!

5. **బ్రోకలీ:** ఈ కూరగాయలలో విటమిన్ ఎ, సి మరియు ఇ పుష్కలంగా ఉన్నాయి. ఇందులో అనేక ప్రయోజనకరమైన ఖనిజాలు కూడా ఉన్నాయి. ఈ పోషకాలు శరీరాన్ని లోపల నుండి చాలా బలంగా చేస్తాయి, అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం దాదాపు శూన్యం. యాదృచ్ఛికంగా, కాలీఫ్లవర్ కూడా బ్రోకలీకి చెందిన అదే కుటుంబానికి చెందినది.

6. **పెరుగు:** భోజనం తర్వాత క్రమం తప్పకుండా ఒక కప్పు పుల్లటి పెరుగు తినడం ప్రారంభించండి. కొద్ది రోజుల్లోనే మీరు డాక్టర్ పేరు మర్చిపోయారని మీరు చూస్తారు. నిజానికి, ఈ డైరీ ఫుడ్ శరీరంలోకి ప్రవేశించిన తర్వాత శరీరంలో విటమిన్ మరియు కాల్షియం లోపాన్ని తొలగిస్తుంది. ఫలితంగా, ఒక వైపు రోగనిరోధక శక్తి బలపడుతుంది, మరోవైపు ఎముకలు కూడా చాలా బలంగా మారుతాయి. ఫలితంగా, వృద్ధాప్యంలో వివిధ ఎముక వ్యాధుల బారిన పడే ప్రమాదం తగ్గుతుంది.

7. **వెల్లుల్లి:** రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంతో పాటు, గుండెను ఆరోగ్యంగా ఉంచడానికి వెల్లుల్లికి ప్రత్యామ్నాయం లేదు. నిజానికి, ఇందులో ఉండే వివిధ ప్రయోజనకరమైన పదార్థాలు రక్తపోటు మరియు చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రణలోకి తెస్తాయి. ఫలితంగా, గుండె దెబ్బతినే ప్రమాదం సహజంగా తగ్గుతుంది. వెల్లుల్లిలోని సల్ఫర్, మరోవైపు, శరీరం యొక్క రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది మరియు వైరల్ ఫైబర్స్ నుండి ఇన్ఫెక్షన్లను నివారిస్తుంది, ఏదీ దగ్గరికి రాకుండా చేస్తుంది.

8. **బచ్చలికూర:** ప్రతి బెంగాలీ తన తల్లి గర్భం నుండి బలహీనతతో పుట్టే ఆహారాలలో పాలకూర ఒకటి. కానీ ఈ ప్రేమ మనం ఆరోగ్యంగా ఉండేందుకు అనేక విధాలుగా సహాయపడుతుంది. నిజానికి ఈ కూరగాయలో ఉండే విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు మరియు బీటా కెరోటిన్ రోగనిరోధక శక్తిని మెరుగుపరచడంతో పాటు క్యాన్సర్ వంటి వ్యాధులను దూరం చేయడంలో ప్రత్యేక పాత్ర పోషిస్తాయి.

9. **పసుపు:** కీళ్లనొప్పులను నివారించడమే కాకుండా, శరీరం మొత్తం దృఢంగా ఉంచడానికి పసుపుకు ప్రత్యామ్నాయం లేదు. నిజానికి ఇందులో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఇందులో ప్రత్యేక పాత్ర పోషిస్తాయి. యాదృచ్ఛికంగా, పసుపులో కర్కుమిన్ అనే పదార్థం కూడా ఉంది, ఇది శరీరాన్ని వ్యాధుల నుండి దూరంగా ఉంచడానికి అనేక విధాలుగా సహాయపడుతుంది.

10. **అల్లం:** జింజెరాల్ అనే పదార్థం శరీరంలోని మంటను తగ్గించడంలో గొప్ప ప్రయోజనాన్ని కలిగిస్తుందని అనేక అధ్యయనాలు చూపిస్తున్నాయి. అలాగే, ఈ సహజ పదార్థం ఏ రకమైన నొప్పినైనా తగ్గించడంలో ప్రత్యేక పాత్ర పోషిస్తుంది.

# ఉదయం నిద్ర లేవగానే అలసటగా ఎందుకు అనిపిస్తుంది?



కొన్నిసార్లు మనం ఉదయం మేల్కొన్న వెంటనే మన శరీరం ఎటువంటి కారణం లేకుండా నొప్పిని అనుభవించడం ప్రారంభిస్తుంది లేదా రోజంతా అలసిపోయినట్లు అనిపిస్తుంది. ఈ సమస్యకు అతి పెద్ద కారణం శరీరంలో పోషకాలు లేకపోవడమే. అటువంటి పరిస్థితిలో, ఈ సమస్యల నుండి బయటపడటానికి, మీరు పోషకమైన ఆహారాల గురించి తెలుసుకోవాలి. వాటిని ఇక్కడ ఇచ్చాము.

మీరు ఉదయం నిద్రలేచిన వెంటనే అలసిపోవడానికి గల కారణాలు: శరీరంలో విటమిన్ డి లేనప్పుడు అలసట వస్తుంది. దాని లోపం కారణంగా, రక్తపోటు తీవ్రమవుతుంది. వ్యాధులతో పోరాడే మీ సామర్థ్యం బలహీనపడటం ప్రారంభమవుతుంది. ఈ లోపం వల్ల మధుమేహం, అధిక రక్తపోటు కూడా వస్తాయి. విటమిన్ డి లోపం వల్ల డిప్రెషన్ సమస్య పెరుగుతుంది. ఎముకల్లో నొప్పి, దృఢత్వం, కీళ్ల నొప్పులు మొదలవుతాయి. బలహీనత పెరుగుతుంది. ఇలాంటి కారణాల వల్ల ఒక వ్యక్తి ఉదయం నిద్రలేచిన తర్వాత అలసిపోయినట్లు కనిపిస్తాడు.

**ఉదయం అలసట నుండి బయటపడటానికి చిట్కాలు:**

**ప్రోటీన్:** శరీర కణజాలాలను తయారు చేయడానికి, నిర్వహించడానికి మరియు మరమ్మత్తు చేయడానికి ప్రోటీన్ అవసరం. పాలు, సోయాబీన్స్, చికెన్, కాయధాన్యాలు, పాలు మరియు మాంసంలో ప్రోటీన్ లభిస్తుంది. కాబట్టి వీటిని తినండి.

**కాల్షియం:** ఎముకలు మరియు దంతాలతో పాటు, కండరాలు మరియు గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. పెరుగుతున్న పిల్లలకు కాల్షియం అవసరం. పాలు, పెరుగు, జున్ను, పాలకూర, బ్రోకలీ, సోయాబీన్‌లలో కాల్షియం ఉండటం వల్ల అలసట నుండి ఉపశమనం లభిస్తుంది.

**ఫైబర్:** మీరు మీ జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుకోవాలనుకుంటే, ఫైబర్ అధికంగా ఉండే ఆహారాన్ని తినండి. ఇందుకోసం యాపిల్స్, బేరి, ఓట్స్, తృణధాన్యాలు, డ్రై ఫ్రూట్స్ తినాలి. వాటిలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది.

**ఇనుము:** శరీరంలో రక్తాన్ని తయారు చేయడంలో మరియు అన్ని అవయవాలకు ఆక్సిజన్‌ను తీసుకెళ్లడంలో ఇనుము పాత్ర పోషిస్తుంది. తృణధాన్యాలు, బీన్స్, గింజలు, దానిమ్మ మరియు ఆకుకూరలు ఐరన్ పుష్కలంగా ఉంటాయి మరియు మీ రోజువారీ ఆహారంలో చేర్చుకోవాలి.

అలసటను నివారించడానికి నివారించవలసిన ముఖ్య విషయాలు: తక్కువ నూనె మరియు సుగంధ ద్రవ్యాలతో ఆహారాన్ని సిద్ధం చేయండి. పచ్చి కూరగాయలను కాల్చడం లేదా అతిగా ఉడికించడం మానుకోండి. బ్రేక్ ఫాస్ట్ లో ఎప్పుడూ బ్రెడ్, బటర్, పరోటాలు తినకండి. కూరగాయలు, ఓట్ మీల్, పెరుగు, మొలకెత్తిన గింజలు మొదలైన వాటిని కూడా తీసుకోవాలి. ఇది శరీరానికి సరిపడా పోషణను అందిస్తుంది. కూరగాయలు ఉడకబెట్టిన తర్వాత, ఆ నీటిని కూడా వాడండి. మరిగే సమయంలో, నీటిలోని 5 నుండి 55 శాతం పోషకాలు నీటిలో కరిగిపోతాయి. మీకు అల్పాహారం తినడానికి సమయం లేకపోతే, ఖచ్చితంగా తక్కువ మొత్తంలో వాల్‌నట్‌లు, బాదం మరియు జీడిపప్పులను తినండి. తాజా పండ్లు మరియు కూరగాయలు తినండి.

# నోరూరించే నీరాతో ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలా?



తాటి, ఈత, ఖర్జూర చెట్ల నుండి తీసే నీరా ఎంతో రుచిగా ఉంటుంది. చూడటానికి అచ్చం కొబ్బరి నీటిలా కనిపించే నీరా.. కొంచెం తియ్యగా ఉండి అచ్చం కొబ్బరి నీరు తాగినట్లుగా అనిపిస్తుంది. దీనిని పులియబెడితే కల్లుగా మారుతుంది. సూర్యోదయానికి ముందే నీరా సేకరిస్తారు. ఆ తర్వాత దీని రుచి మారుతూ వస్తుంది కాబట్టి ఎండ తగలకముందే సేకరిస్తారు.

కల్లులో మత్తును ఇచ్చే లక్షణాలు ఉంటాయి. కానీ నీరాలో అలాంటి లక్షణాలేవీ ఉండవు. నీరాలో ఆల్కహాల్ కంటెంట్ శాతం జీరో. నీరాను ఎవరైనా తాగవచ్చు. పెద్దలు పిల్లలు అనే తేడాలేం అవసరం లేదు. కొబ్బరి నీటిలా తాగేయవచ్చు. నీరాలో అనేక ఆరోగ్య ప్రయోజనాలు దాగి ఉన్నాయి. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. ఇలా చాలా ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి.

నీరా ఎక్కువగా తాటి, ఈత చెట్లు ఉన్న దగ్గరే దొరుకుతుంది. సిటీలో ఉండే వారికి ఇది అందుబాటులో ఉండదు. అయితే వారికి కూడా నీరా రుచిని, దాని ఆరోగ్య ప్రయోజనాలను అందించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ లో నీరా కేఫ్ లను ప్రారంభించింది.

100గ్రా. నీరాలో ఉండే పోషకాలు: కేలరీలు - 55 కిలో కేలరీలు కార్బోహైడ్రేట్లు - 15 గ్రా ఫ్యాట్ - 0 గ్రా ప్రోటీన్ - 0.06 గ్రా విటమిన్ సి - 20 ఎంజీ థియామిన్ - 77 ఎంజీ ఐరన్ - 0.05 ఎంజీ మెగ్నీషియం - 2.9 ఎంజీ పొటాషియం - 168.4 ఎంజీ సోడియం - 90.6 ఎంజీ జింక్ - 0.02 ఎంజీ కాపర్ - 0.03 ఎంజీ

**నీరా ఆరోగ్య ప్రయోజనాలు: రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తుంది:** విటమిన్లు, ఖనిజాలు నీరాలో పుష్కలంగా ఉంటాయి. నీరాలో ఉండే గ్లుటామిక్ యాసిడ్ అనే అమైనో ఆమ్లం సహా ఇతర పోషకాలు రోగ నిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తాయి. నీరాలోని పోషకాలు రెసిస్టెంట్స్ ఫ్రేమ్‌వర్క్‌ను పెంచుతాయి. ఇది అనారోగ్యాలపై పోరాడేలా చేస్తుంది.

**మధుమేహం:** నీరాలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. ఇతర పానీయాలతో పోలిస్తే నీరాలో గ్లైసెమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. చక్కెరలో 70, తేనెలో 55, చెరకు రసంలో 68 గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటే నీరాలో కేవలం 35GI ఉంటుంది. అందువల్ల నీరాలు మధుమేహ వ్యాధిగ్రస్తులు కూడా నిరభ్యంతరంగా తాగొచ్చు.

**రక్తపోటును తగ్గిస్తుంది:** నీరాలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. శరీరంలో రక్త ప్రసరణకు ఇది చాలా కీలకం. పొటాషియం వాసోడైలేటర్ గా పనిచేస్తుంది. ఇది రక్త నాళాల నుండి ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. ధమనుల ద్వారా రక్తం సాఫీగా వెళ్లేలా చేస్తుంది. ఇందులోని పొటాషియం హృదయనాళ వ్యవస్థ ఒత్తిడిని తగ్గించి, రక్తపోటును తగ్గిస్తుంది.

**చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది:** నీరాలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉంటాయి. ఇవి వివిధ రకాల చర్మ సంబంధిత సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే ఆక్సీకరణ నష్టం నుండి చర్మాన్ని రక్షించడంలో నీరా సహాయపడుతుంది. నీరాను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ముడతలు, నల్ల మచ్చలు, వృద్ధాప్య సంకేతాల వంటి వివిధ చర్మ సమస్యలు దరిచేరవు.

**కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది:** నీరాలో విటమిన్ సి పుష్కలంగా ఉంది. ఇది కళ్ల ఆరోగ్యాన్ని చాలా మంచిది. అలాగే ఇది కంటి చూపును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. నీరాను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కంటి చూపు మెరుగుపడుతుంది. కంటిశుక్లం, మచ్చల క్షీణత వంటి వివిధ రకాల కంటి సంబంధిత వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది.

**క్యాన్సర్ ను నివారిస్తుంది:** నీరాలో ఉండే విటమిన్ సి వంటి ఫైటోకెమికల్స్ అలాగే యాంటీ ఆక్సిడెంట్లు ఊపిరితిత్తుల క్యాన్సర్, ఓరల్ క్యావిటీ క్యాన్సర్, పెద్ద ప్రేగు క్యాన్సర్ సహా వివిధ రకాల క్యాన్సర్లను నిరోధించడంలో సహాయపడుతుంది.

# బరువు తగ్గడానికి రైస్‌ను దూరం పెట్టేస్తున్నారా?



చాలా మంది బరువు తగ్గడానికి చాలా ప్రయత్నాలు చేస్తుంటారు. అయితే బరువు తగ్గడానికి ప్రతి ఒక్కరూ సూచించేది రైస్ తినడం ఆపేసి బదులుగా ఇతర ఆహారాలు తినాలని. సాధారణంగా తెలుగు రాష్ట్రాల ప్రజలు రైస్ కు బదులు ఏం తిన్నా, ఎంత తిన్నా ఆఖరికి రైస్ తినాల్సిందే. స్టార్టర్స్ ఎన్ని తిన్నా, స్నాక్స్ ఎన్ని లాగించినా ఒక్క బుక్క అయినా రైస్ తినకపోతే సంతృప్తిగా అనిపించదు.

బరువు తగ్గడానికి కొందరు అన్నం తినడం మానేసి గోధుమ, జొన్న రొట్టెలు, పండ్లు లాంటివి తినేస్తుంటారు. కొన్ని రోజులు బాగానే ఉంటుంది. కానీ చిన్నప్పటి నుండి అలవాటైన ఆహార పదార్థాలు తినాలని నాలుక లాగేస్తుంది. అలా కంట్రోల్ తప్పిపోతారు.

మీరు కూడా బరువు తగ్గడానికి ప్రయత్నిస్తుంటే, రైస్ తినకుండా ఉండలేకపోతే.. రైస్ ఎలా తింటే బరువు తగ్గవచ్చో తెలుసుకోవడం మంచిది.

బరువు తగ్గడానికి రైస్ ఎలా తినాలి: రోజూ శరీరానికి అవసరమయ్యే కేలరీల కంటే తక్కువ కేలరీలు తీసుకోవడం ద్వారా ఒంట్లోని అధిక కొవ్వును కరిగించి బరువు తగ్గవచ్చు. రైస్ లో అధిక మొత్తంలో కార్బోహైడ్రేట్లు, కేలరీలు ఉండటం వల్ల బరువు తగ్గాలనుకునే వారి రైస్ తినకుండా దూరంగా ఉంటారు. అలాగే బియ్యంలో కొవ్వు శాతం తక్కువ, సులభంగా జీర్ణమవుతుంది, గ్లూటెన్ ఉండదు, బి విటమిన్లు ఉంటాయి. బరువు తగ్గాలనుకునే వారు రైస్ తినడాన్ని పూర్తిగా మానేయాల్సిన అవసరం లేదు. అయితే తినేటప్పుడు మాత్రం కొన్ని జాగ్రత్తలు పాటించాలి.

1. పోర్షన్ కంట్రోల్: అన్నం తినేటప్పుడు ఇతర పదార్థాల నుండి వచ్చే కేలరీల సంఖ్యను తగ్గించాలి. తక్కువ కార్బోహైడ్రేట్లు, తక్కువ కేలరీల ఆహారంతో పాటు రైస్ తినడం ద్వారా బ్యాలెన్స్ చేయవచ్చు. అలాగే అన్నంతో పాటు ఇతర పిండి పదార్థాలు తినకుండా ఉండాలి.

2. కూరగాయలు తినాలి: రైస్‌లో పిండి పదార్థాలు చాలా తక్కువ. రైస్ సులభంగా జీర్ణమై త్వరగా ఆకలి వేస్తుంది. రైస్ తినాలనుకుంటే అన్నంతో పాటు కూరగాయలు, అధిక ఫైబర్ ఉండే పదార్థాలు తినాలి. బీన్స్, బ్రోకలీ, చికెన్ బ్రెస్ట్, టర్కీ బ్రెస్ట్ లాంటివి తినాలి.

3. లో-కేలరీ వంట పద్ధతులు: రైస్ ను వండేటప్పుడు అందులో నూనె, నెయ్యి వంటివి వేస్తారు. దీని వల్ల అన్నంతో పాటు వచ్చే కేలరీలతో పాటు నూనె, నెయ్యి వంటి ఫ్యాట్స్ కూడా వస్తాయి. అన్నం వండేటప్పుడు అలాంటివి వేయకుండా సాధారణంగా వండటం వల్ల కేలరీలను తగ్గించవచ్చు.

# రక్తంలో హిమోగ్లోబిన్ కౌంట్ కోసం మీ డైట్ లో చేర్చాల్సిన పదార్థాలు

రక్తహీనత అంటే శరీరంలో రక్తం లేకపోవడం. ఇది సాధారణంగా మహిళలతో కనెక్ట్ చేయడం ద్వారా మాత్రమే కనిపిస్తుంది. ఎందుకంటే చాలా మంది మహిళల్లో హిమోగ్లోబిన్ అవసరం కంటే చాలా ఎక్కువగా ఉంటుంది. స్త్రీల శరీరంలో రక్తహీనతకు సరైన పోషకాహారం లేకపోవడం ప్రధాన కారణం. పీరియడ్స్ సమయంలో కూడా మహిళలు ప్రతినెలా చాలా రక్తాన్ని కోల్పోతారు కాబట్టి, అలాంటి పరిస్థితిలో, వారికి ఎక్కువ పోషకాలు అవసరం. తద్వారా శరీరంలో రక్తం సరైన మోతాదులో తయారవుతుంది.

కరోనా నుండి పోస్ట్ కోవిడ్ ప్రభావాలతో బాధపడుతున్న పురుషులలో కూడా హిమోగ్లోబిన్ సంబంధిత సమస్యలు కనిపిస్తున్నాయి. కొంతమందిలో %=దీజ% కౌంట్ అంటే ఎర్ర రక్త కణాల సంఖ్య తక్కువగా ఉంటుంది, మరికొందరిలో చాలా బలహీనత ఉంటుంది. బలహీనంగా అనిపించడం, త్వరగా అలసిపోవడం, ఊపిరి ఆడకపోవడం, కాళ్ల కింది భాగంలో నొప్పి, రక్తపరీక్షలో హిమోగ్లోబిన్ కౌంట్ తగ్గడం ఇలా అన్ని సమస్యలూ ఎర్రరక్తకణాల లోపంతో ముడిపడి ఉంటాయి. శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయి ఆరోగ్యకరంగా ఉండాలంటే కొన్ని ప్రత్యేకమైన ఆహారాలను తీసుకోవాలి. అవేంటో చూద్దాం.

ఎర్ర రక్త కణాల సంఖ్యను ఎలా పెంచాలి?

**ఆకు కూరగాయలు:** ఆకు కూరలు తరచుగా రక్తహీనతను తీర్చడానికి ఉపయోగిస్తారు. వీటి సహాయంతో, హిమోగ్లోబిన్ లోపం కూడా తొలగించబడుతుంది. బచ్చలికూర, మెంతికూర, బ్రకోలీ వంటి కూరగాయలను నిరంతరం తినడం ద్వారా, హిమోగ్లోబిన్ లోపం సమస్య త్వరగా తగ్గుతుంది.

**బ్రౌన్ రైస్** : బ్రౌన్ రైస్ లో గణనీయమైన మొత్తంలో ఇనుము కనిపిస్తుంది. ఇది రక్తంలో హిమోగ్లోబిన్‌ను వేగంగా పెంచుతుంది. హిమోగ్లోబిన్ లోపం ఉన్నప్పుడు బ్రౌన్ షుగర్ వాడాలని వైద్యులు కూడా సిఫార్సు చేస్తున్నారు.

**గుమ్మడికాయ గింజలు:** చాలా కాలంగా హిమోగ్లోబిన్ లోపంతో బాధపడుతున్న వారు గుమ్మడి గింజలను తప్పనిసరిగా తినాలి. గుమ్మడికాయ రక్తం లేదా హిమోగ్లోబిన్ లోపాన్ని చాలా వరకు తొలగించగలదు.

**డ్రై ఫ్రూట్స్** : డ్రై ఫ్రూట్స్ లో సాధారణంగా బరువు నియంత్రణకు ఉత్తమమైనవిగా పరిగణించబడతాయి. హిమోగ్లోబిన్ లోపం ఉన్నప్పటికీ చాలా డ్రై ఫ్రూట్స్ సహాయపడతాయి. ఎండుద్రాక్ష, బాదం వంటి అనేక డ్రై ఫ్రూట్స్ రక్తహీనతను త్వరగా తగ్గించడంలో సహాయపడతాయి.



**చిరు ధాన్యాలు:** హిమోగ్లోబిన్ లోపాన్ని తొలగించడానికి చిరుధాన్యాలు కూడా సరిపోతాయి. చిరుధాన్యాలలో ఐరన్ పుష్కలంగా లభిస్తుంది. రాగులను రోజూ ఉపయోగించడం వల్ల హిమోగ్లోబిన్ సమస్య నుంచి త్వరగా ఉపశమనం లభిస్తుంది. వాల్‌నట్‌లు- వాల్‌నట్‌లు అత్యంత పోషకమైన గింజలలో ఒకటిగా పరిగణించబడతాయి. హిమోగ్లోబిన్ లోపం ఉన్నా, రోజూ తప్పనిసరిగా వాల్‌నట్‌లను తినాలి. మీరు వాల్‌నట్‌ల నుండి 0.82 mg ఇనుమును పొందుతారు.

**పిస్తాపప్పులు:** పిస్తాపప్పులో 1.11 మి.గ్రా ఇనుము ఉంటుంది. అందుకే రోజూ ఆహారంలో పిస్తాలను కూడా చేర్చుకోవాలి. జీడిపప్పు- మీ శరీరంలో ఇనుము లోపం ఉంటే, మీరు తప్పనిసరిగా జీడిపప్పు తినాలి. జీడిపప్పులో చాలా ఇనుము ఉంటుంది. జీడిపప్పులో దాదాపు 1.89 mg ఇనుము ఉంటుంది. కాబట్టి, మీకు ఆకలిగా అనిపించినప్పుడు, జంక్ ఫుడ్ తినకుండా, జీడిపప్పును కొద్దిగా తినండి. ఇది మీ ఆకలిని తగ్గిస్తుంది. శరీరానికి పోషకాలు కూడా అందుతాయి.

**బాదం:** బాదంను పోషకాల నిధి అంటారు. నానబెట్టిన బాదంపప్పును రోజూ తినడం వల్ల శరీరానికి అనేక ప్రయోజనాలు కలుగుతాయి. మీరు కొన్ని బాదంపప్పులను తింటే, అందులో 1.05 %ఎస్త్ర% ఇనుము ఉంటుంది.

**పల్లీలు:** మీరు ఎక్కువ డ్రై ఫ్రూట్స్ తినలేకపోతే, మీ ఆహారంలో వేరుశెనగలను చేర్చుకోండి. మీరు వేరుశెనగను ఎలాగైనా తినవచ్చు. దీని వల్ల శరీరంలో ఐరన్‌తో పాటు అనేక పోషకాల లోపం కూడా తీరుతుంది. కొన్ని వేరుశెనగలో 1.3 మిల్లీగ్రాముల ఖనిజం ఉంటుంది. అందుకే వేరుశెనగలను తప్పనిసరిగా తినాలి.

# పిచ్చుకల సంతతి , సంరక్షణ మన బాధ్యతగా భావిద్దాం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అంతరించిపోతున్న పిచ్చుకల సంతతిని పెంచుటకు కృషి చేస్తూ, మన ఇంటి పరిసరాలకు వచ్చే పిచ్చుకలకు ఆహారపు గింజలను వేసి, వాటి సంరక్షణ మన బాద్యతగా భావించాలని జివిఎంసి మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. గురువారం ఆమె జివిఎంసి ప్రధాన కార్యాలయంలో "గ్రీన్ క్లైమేట్ టీమ్ స్వచ్ఛంద సంస్థ" జివిఎంసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "పిచ్చుకల సంతతి పెరగడానికి కృషి చేద్దాం" అనే కార్యక్రమానికి ముఖ్య అతిదిగా విచ్చేసి మట్టి పిచ్చుక గూడులను, మట్టి పాత్రలను పంపిణి కార్యక్రమం ప్రారంభించి పలువురికి అందచేశారు.

ఈ కార్యక్రమంలో నగర మేయర్ మాట్లాడుతూ, క్రమేపి పిచ్చుకల సంతతి అంతరించి పోతున్నందున వాటి సంతతిని పెంచి, సంరక్షిచుకోవలసిన భద్యత మనందరిపై వుందని అన్నారు. మనుష్యులే రోడ్ పైన నడవలేకపోతున్న ఈ వేసవి కాలంలో వాటికి దాహార్తిని తీర్చి కాపాడుకోవాలని అన్నారు. ఈ వేసవి కాలంలో పక్షులు, ఇతర జీవుల కోసం చిరు ధాన్యాలను, మంచి నీటి వసతి కల్పించడం మన తక్షణ కర్తవ్యం అన్నారు. ప్రధానంగా పిచ్చుకలు వరి పంటను ఆశించే నల్లి పురుగులను, మన ఇళ్ళలో హాని కలిగించే క్రిమి కీటకాలను ఆహారంగా తీసుకుంటాయన్నారు. వేలాది సంవత్సరాలుగా మన పూర్వీకులు ఇంటి ముందు వరి కంకుల గుత్తులను ఇళ్ళకు వేలాడదీసేవారని, ఆ పద్ధతిని మనం అవలంబించేందుకు నగరంలో వున్న "గ్రీన్ క్లైమేట్ టీమ్ స్వచ్ఛంద సంస్థ" జివిఎంసి ఆధ్వర్యంలో ప్రజల అవగాహన కొరకు 400 మట్టి పిచ్చుక గూడులను, మట్టి పాత్రలను పంపిణి కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు ఆనందం వ్యక్తం చేస్తూ, ఆ టీమ్ ప్రతినిధి జె. వి. రత్నంను, వారి బృందాన్ని అభినందించారు. నిరంతరం "గ్రీన్ క్లైమేట్ టీమ్ స్వచ్ఛంద సంస్థ" సమాజ శ్రేయస్సుకు, పర్యవరణ పరిరక్షణకు, మూగ జీవుల సంరక్షణ స్వచ్ఛంద సేవలకు ఎప్పుడూ ముందడుగు వేయడం చాల సంతోషదాయకమని అన్నారు. అనంతరం, మట్టి పిచ్చుక గూడులను జివిఎంసి సిబ్బందికి, పౌరులకు పంపిణీ చేస్తూ, నగరంలో గల నివాసితులు ఇంటి పరిసరాలలో మూగ జీవుల కు, పక్షులకు, పిచ్చుకలకు మంచి నీటిని, ఆహారాన్ని అందుబా టులో వుంచి వాటి సంతతిని పెంచి, సంరక్షించుకోవలసిన బాధ్యతను చేపట్టాలని మేయర్ సూచించారు.

ఈ కార్యక్రమంలో జివిఎంసి కార్యనిర్వహణాధికారి స్వరాజ్య లక్ష్మి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పి. పద్మజ, యుఎన్డిపి కో-ఆర్డినేటర్ ఎన్. ఎస్. రాజమణి, రవి కుమార్, జివిఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎందుకీ కడుపుమంట, అక్కసు - మంత్రి బొత్సా..!!



ఏపీ మంత్రి బొత్సా సత్యానారాయణ కీలక వ్యాఖ్యలు చేసారు. ముఖ్యమంత్రి జగన్ భోగాపురం విమానాశ్రయాన్ని నిర్మిస్తుంటే ఓర్వలేక ప్రతిపక్షాలు, ఓ వర్గం మీడియా అక్కస్సు వెల్లగక్కుతోందని ధ్వజమెత్తారు. ప్రారంభోత్సవంపై టీడీపీ నేతలకు కడుపు మంట ఎందుకని ప్రశ్నించారు. విమానాశ్రయాన్ని మూడేళ్లలో పూర్తి చేయాలనే సంకల్పంతో ఉన్నామని స్పష్టం చేసారు. జీర్ణించుకోలేక, రాజకీయ దురుద్దేశంతో ప్రభుత్వం పైన విమర్శలు చేస్తున్నారని బొత్సా ఆరోపించారు. 34 నెలల సమయంలో విమానాశ్రయం పూర్తవుతుందని బొత్సా వెల్లడించారు.

భోగాపురం విమానాశ్రయానికి శంకుస్థాపన చేసిన సీఎం జగన్ కు మంత్రి బొత్సా ఉత్తరాంధ్ర ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ రోజు నుంచి విమానాశ్రయం పనులు మొదలవుతాయని వెల్లడించారు. విమానాశ్రయం శంకుస్థాపనతో పండుగ వాతావరణం ఏర్పడిందని వివరించారు. విమానాశ్రయం కోసం 12 వేల ఎకరాలు భూసేకరణ కోసం ప్రతిపాదించారని బొత్సా గుర్తు చేసారు. ఆ ప్రాంతంలో సర్వే జరగలేదా అని ప్రశ్నించారు. తాము ముఖ్యమంత్రిని కలిసి 12 వేల ఎకరాలు అవసరం లేదని చెప్పామని చెప్పుకొచ్చారు. వెయ్యి లేదా రెండు వేల ఎకరాలు సరిపోతుందని చెప్పిన అంశాన్ని వివరించారు. ఎక్కువగా తీసుకుంటే మిగతా భూములు తిరిగి ఇస్తామని వైయస్ జగన్ చెప్పింది వాస్తవం. ఆ రోజు వైయస్ జగన్ చేసిన పోరాటమే 2,300 ఎకరాలకు కుదించామని బొత్సా వెల్లడించారు.

విమానాశ్రయం ఏపీ విభజన చట్టంలో ఉందని బొత్సా గుర్తు చేసారు. నాడు విమానాశ్రయం భూమి పూజకు కేంద్ర మంత్రి ఎందుకు రాలేదని ప్రశ్నించారు. అప్పుడు టీడీపీ ఎన్డీఏలోనే ఉందన్నారు. రైతులు ఎవరూ తమ భూములు వెనక్కి ఇవ్వమని అడగలేదన్నారు. అందరూ సంతోషంగా భూములు ఇచ్చారని పేర్కొన్నారు. న్యాయస్థానాలు అంగీకరించాయని చెప్పుకొచ్చారు. అంతర్జాతీయ విమానాశ్రయం ఉత్తరాంధ్రలో ఈ ప్రభుత్వం అడ్డంకులు తొలగించి నిర్మిస్తుంటే మీ కడుపు మంట ఏంటని ప్రశ్నించారు. ఉత్తరాంధ్ర పై ఎందుకు అంత అక్కసు అని నిలదీసారు. రాష్ట్ర అభివృద్ధికి భోగాపురం మూలస్తంభంగా ఉంటుందని మేం భావిస్తున్నామని చెప్పుకొచ్చారు. ఉత్తరాంధ్రలో ఉన్న మత్స్యకారుల కోసం చింతపల్లి ఫిషింగ్ జట్టిని విస్తరించాలని స్థానికులు కోరుతున్నారని..దీని పైన సీఎంతో మాట్లాడి ఒప్పిస్తామని బొత్సా చెప్పుకొచ్చారు.

# జగన్ స్టిక్కరింగ్ వల్ల గిరిజనులకు ఒరిగేదేమీ లేదు



అరకులోయ, (విశాఖ సమాచారమ్): కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా మిత్రుల సమావేశంలో ఏపీ కాంగ్రెస్ పార్టీ ఆదివాసి చైర్ పర్సన్ మరియు అరకు వ్యాలీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీమతి పాచిపెంట శాంతకుమారి మాట్లాడుతూ వైసిపి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి గిరిజనులకు గిరిజన హక్కులు చట్టాలు తుంగల్లో తొక్కుతుంది 1 బెస్ట్ అవైలబుల్ స్కూలు రద్దు చేసింది 2 ఆశ్రమ పాఠశాలలో హెల్త్ వాలంటీర్లను రద్దుచేసి గిరిజన విద్యార్థి మరణానికి శాపం అయింది 3. జి. ఓ ఎమ్మెస్ నెంబర్ 3 రద్దు అయి నేటికీ నాలుగు సంవత్సరాలు అయినా దీని మీద వైసిపి నాయకులు ప్రజాప్రతినిధులు నోరు మెదపకపోవడం చాలా దుర్మార్గము(4) ఆరు నెలల క్రితం ఏకలవ్య పాఠశాలలో గిరిజనేతులకు సుమారు 1100 సీఆర్టి పోస్టులు కల్పించారు గిరిజన నిరుద్యోగులకు చాలా అన్యాయం జరిగింది(5) 1998 డీఎస్సీ వారికి గిరిజనేతరులకు సుమారుగా 400 టీచర్ పోస్టులు గిరిజన ప్రాంతంలో కేటాయించడం వలన గిరిజన నిరుద్యోగులు భారీ నష్టం జరిగింది ( 6) మార్చి నెల 23వ తేదీన అసెంబ్లీలో వైసిపి పార్టీ గిరిజనులకు నష్టం చుకూర్చే విధంగా అన్యాయం జరిగే విధంగా బోయ బెంతు గిరిజనేత్రుల కులస్తులను గిరిజన జాబితాలో చేర్చి గిరిజనులకు అన్యాయము చేస్తుంది మా గిరిజనుల అన్యాయాలు వైసిపి ప్రజాప్రతినిధులకు కనిపించట్లేదా? జగన్ స్టిక్కరింగ్ తో గిరిజన ప్రజాప్రతినిధులు వైసిపి నాయకులు సంబరాలు చేసుకోవడం ఎంతవరకు సమంజసం. అని కాంగ్రెస్ పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నాము ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొర్రపోతురాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు కిల్లో రామకృష్ణ జంపరంగి వెంకటబాబు తేడాబారికి భీమారావు పి చిన్న స్వామి. సాగర సంతోష్ కుమార్. అభిమానులు. కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

# పట్టణ ప్రాంత వాసుల కల జగనన్న స్మార్ట్ టౌన్ షిప్



విజయనగరం: స్పష్టమైన యాజమాన్య హక్కులతో లే అవుట్లను ఏర్పాటు చేసి సకల సౌకర్యాలతో అందిస్తున్న జగనన్న స్మార్ట్ టౌన్ షిప్ పథకాన్ని అర్హులైన వారంతా సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి రాజన్న దొర తెలిపారు. భుడా ఆధ్వర్యంలో సాలూరు మున్సిపాలిటీ పరిధి లో గురువారం ఉప ముఖ్యమంత్రి జగనన్న స్మార్ట్ టౌన్ షిప్ పథకాన్ని ఉప ముఖ్యమంత్రి ప్రారంభించారు. పట్టణ ప్రజల స్వంత నివాస కలల్ని నిజం చేయటానికి "జగనన్న స్మార్ట్ టౌన్ షిప్" పథకము క్రింద సాలూరు మునిసిపాలిటీ పరిధిలో రెండు లేఔట్లు వేసి 184 ఇళ్ల స్థలాలను సకల సౌకర్యాలతో రూపొందించి అందించడానికి బొబ్బిలి అర్బన్ డెవలప్మెంట్ ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు.

లేఔట్ నెం. 1 లో జాతీయ రహదారిని ఆనుకొని ఎకరం 9.47 సెంట్లు విస్తీర్ణం లో 109 ప్లాట్లు వేయడం జరిగిందని, ఇందులో 150 చదరపు గజం విస్తీర్ణం ప్లాట్లు 39, 200 చదరపు గజం విస్తీర్ణం ప్లాట్లు 35, 240చదరపు గజం విస్తీర్ణం ప్లాట్లు 03, వివిధ చదరపు గజం విస్తీర్ణం ప్లాట్లు 32 వున్నట్లు తెలిపారు. చదరపు గజం రేటు రు. 5,000/-గా నిర్ణయించినట్లు తెలిపారు.

లేఔట్ నెం. 2 లో దూద్ సాగర్ గ్రామ రహదారిని ఆనుకొని విస్తీర్ణం ఎకరం 5.40 సెంట్లు లో 75 ప్లాట్లు వేయడం జరిగిందని, ఇందులో 150 చదరపు గజం విస్తీర్ణం ప్లాట్లు 22, 200 చదరపు గజం విస్తీర్ణం ప్లాట్లు 18 , 240చదరపు గజం విస్తీర్ణం ప్లాట్లు 06, వివిధ చదరపు గజం విస్తీర్ణం ప్లాట్లు 29, మొత్తం ప్లాట్లు సంఖ్య 75 వున్నా యని, చదరపు గజం రేటు రు. 4,800/-గా నిర్ణయించడం జరిగిందని తెలిపారు.

ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో బుడా వి.సి మయూర్ అశోక్, బుడా ఛైర్పర్సన్ ఇంటి పార్వతి, సాలూరు మున్సిపల్ ఛైర్పర్సన్ ఈశ్వరమ్మ, కమీషనర్ హనుమంతు శంకర్, బుడా సహాయ ప్లానింగ్ అధికారి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జే.సి మరియు బుడా వి.సి మయూర్ అశోక్ మాట్లాడుతూ ప్లాట్ల కొనుగోలు విధానం, చెల్లింపులు, అర్హతలు తదితర విషయాలను వివరించారు.

**ప్లాట్లు కోసం దరఖాస్తు చేయుటకు అర్హతలు :**

1. సంవత్సర ఆదాయం 18 లక్షల రూపాయలకు మించరాదు. 2.రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్లాట్ విలువలో 20% రాయితీ, మరియు 10% ప్లాట్లు కేటాయింపు. 3. ప్లాట్లు విలువ మొత్తం ఒకే సారి చెల్లించిన వారికి 5% రాయితీ.

**కొనుగోలు విధానం:** 1. అప్లికేషన్ తో పాటు చెల్లించవలసిన ధరావతు-ప్లాటు విలువలో 10% 2. అగ్రిమెంట్ అయిన రోజు నుండి నెలలోపు చెల్లించవలసిన మొత్తము - ప్లాటు విలువలో 30% 3. ఆరు నెలలలోపు చెల్లించ వలసిన మొత్తము - ప్లాటు విలువలో 30% 4. 12 నెలలలోపు చెల్లించ వలసిన మొత్తము - ప్లాటు విలువలో 30%

**లేఔట్ లో కల్పించు సౌకర్యాలు:**

1. మొత్తము అన్ని రోడ్లులు 40 అడుగుల CC రోడ్లు గా వేయబడును. 2. నిరంతర నిర్వహణ ఏర్పాటు. 3. సురక్షిత నీటి సరఫరా. 4. మురుగు నీరుపోవుటకుభూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు. 5. వాన నీరు పోవుటకు ఏర్పాటు. 6. ఆధునిక వీధి దీపాలు. 7. పిల్లలు ఆటలకు పార్కు ఏర్పాటు.

# గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ధర్మశ్రీ



రావికమతం, (విశాఖ సమాచారమ్): ప్రతి కుటుంబానికి పలు రకాల సంక్షేమ పథకాలు అందించి పేద ప్రజలను ఆదుకున్న మహోన్నత వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని రాష్ట్ర ప్రభుత్వ విప్ చోడవరం శాసనసభ్యుల కరణం ధర్మశ్రీ అన్నారు. మండలంలో తట్టబందలో గడపగడపకు మన ప్రభుత్వంలో పాల్గొన్న ధర్మ శ్రీ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి కుటుంబానికి వెళ్లి ప్రభుత్వం ఆయా కుటుంబాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి గారు అందించిన సంక్షేమ ఫలాలు అందాయా లేదా అన్నటువంటిది ప్రతి ఒక్క కుటుంబాన్ని అడిగి తెలుసుకున్నారు . గత నాలుగేళ్లలో ప్రభుత్వం ద్వారా తీసుకున్న పలు సంక్షేమ పథకాలను బుక్ లెటర్ ద్వారా చదివి వినిపించి ఈ పథకాలు నేరుగా మీకు అందాయా లేదా అన్న విషయాన్ని వారిని అడిగి తెలుసుకోవడం జరిగింది. ప్రజలకు ఈ రకంగా పలు రకాల పథకాలు ఇచ్చి ఆర్థికంగా ఆదుకున్న ముఖ్యమంత్రి కావాలా లేదంటే ప్రజలకు మాయమాటలు చెప్పి పదవులు అనుభవించే నాయకులు కావాలా మీరే తేల్చుకోవాలని ప్రజలను సూచించారు. మరల ఈ పథకాలన్నీ యధావిధిగా కొనసాగాలన్నా, పేద ప్రజలను ఆర్థికంగా లక్షాధికారులను చేయాలన్న, మన పిల్లలను ఉన్నతమైన శిఖరాలకు ఎదిగే విధంగా వారిని చేయాలన్న తిరిగి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో ప్రజలకు ఏ ఒక్కరికైనా వక్కా సంక్షేమ పథకమైన అందిందా అని ప్రశ్నించారు. కాబట్టి ప్రజలకు మేలు చేసే ముఖ్యమంత్రి కావాలా లేక ప్రజలను పక్కనపెట్టి కార్యకర్తలను, నాయకులను , ఈ రాష్ట్రాన్ని దోచుకొనే, దాచుకొనే నాయకులు కావాలన్నది ప్రజలే నిర్ణయించుకోవాలని ఆయన సూచించారు .కాబట్టి ప్రతిపక్షాలు చెప్పిన మాయమాటలు, బూటకాలు ప్రజలు ఏ ఒక్కరు నమ్మవద్దని ఆయన తెలిపారు. ప్రతిపక్షాల మాటలు విని మనం తప్పు చేసుకుంటే మనం కూర్చున్న కొమ్మను మనమే నరుక్కున్న వాళ్ళము అవుతామని ఆయన ఎద్దేవా చేశారు. ప్రజలు చైతన్యవంతులు కావాలని ఈ నాలుగేళ్లలో ప్రజల నుంచి ప్రభుత్వానికి వచ్చిన ప్రజాధనాన్ని మరలా తిరిగి పేద ప్రజలకు ఇచ్చి ఆర్థికంగా ఆదుకున్న ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే అది ఒక జగన్మోహన్ రెడ్డి అని ఆయన కొనియాడారు. కరోనా రెండు సంవత్సరాల కాలం ను కూడా అధిగమించి ఎక్కడా మాట తప్పకుండా చెప్పిన ప్రతి సంక్షేమ పథకాన్ని అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి ది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైలరాజు, మండల కన్వీనర్ జగన్నాధ రావు, గ్రామ మాజీ సర్పంచ్ నరసింహులు, ఎంపీటీసీ శేషుబాబు తదితరులు పాల్గొన్నారు


Sugar Free Fitearly | నడివయస్కులకు దివ్య శక్తి ఫిట్ ఎర్లీ | थकावट से सत्वर उपसमन फिट एर्ली

వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?

మందులు మింగలేక, చక్కెరతో కూడిన ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?

దిగులు చెందకండి.

"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.

సోయప్రోటీన్, వే ప్రోటీన్, బ్రాహ్మి, హరితకి, సీ భక్తారన్, శొంఠి, తులసి, అశ్వగంధ

తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ఠ వన మూలిక సమ్మిళితమైన "ఫిట్ ఎర్లీ" విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలో అన్ని విధములుగా పరీక్షించబడి సంతృప్తి కరమైన ఫలితాలను ప్రకటించుకోబడిన ఉపాహారం



ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి

ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179

ఈ-మెయిల్: surampudi43@gmail.com

HERBINDO LABS PRIVATE LIMITED ® HEALTH AND HAPPINESS

HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa,
Street No 16,
Amberpet, Hyderabad - 500013,
Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999.